

Regd. No. M. 1118

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

బుధవారం 19-12-1962 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

సిద్ధమంతర ధ్యాన
18, 19 తేదీలు ఎవ్ఫూర్ రోడ్,
మైలాపూర్ బ్రాంచ్

శ్రీశైలం ప్రాజెక్టుకు త్వరలో కేంద్రం అనుమతి: ఉపమంత్రి ప్రకటన

నెలాఖరున ఉద్యోగుల చర్చలు; ఆ పిమ్మట మంత్రుల స్థాయి పరిశీలన

జరుగనున్నట్లు శ్రీ అలగేశన్ వెల్లడి

మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డితో కలసి వెళ్లి స్థల పరిశీలన: విద్యుదుత్పత్తికి ప్రాధాన్యం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) శ్రీశైలం, డిసెంబర్ 18:

"శ్రీశైలం ప్రాజెక్టును కేంద్రప్రభుత్వము త్వరలోనే మంజూరు చేస్తుంది. ఈనెల నాల్గవవారంలో ఢిల్లీలో అధికారస్థాయిన చర్చలు జరుగుతాయి. ఆ తరువాత మంత్రులస్థాయిలో జరుగుతాయి" అని కేంద్ర ఇరిగేషన్, విద్యుచ్ఛక్తిశాఖల ఉపమంత్రి శ్రీ ఎ. వి. అలగేశన్ నేడు చెప్పారు.

శ్రీ అలగేశన్, ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి, ఆంధ్ర ప్రధాన ఇంజినీర్లతో కలసి శ్రీశైలం ప్రాజెక్టు స్థలాన్ని సందర్శించారు.

ఆయన మా విలేఖరితో మాట్లాడుతూ ఇలా అన్నారు:

"ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గుల్జారీలాల్ నందా నివేదికను వాయిదా వేయాలంటున్నారు. పొరుగు రాష్ట్రాల ముఖ్యమంత్రి అల్లా వల్లా అంటున్నారు. ఇతరరాష్ట్రాల అధికార్లతో చర్చలు జరుపుతున్నాం. ఆయనతో 22 అనంతరము ఆంధ్రా ఇంజినీర్లతోకూడా మాట్లాడుతాము. తరువాత వివిధ రాష్ట్రాలలో కొన్ని ముఖ్యమైన ప్రాజెక్టులను ప్రారంభించే విషయంలో ఒక వర్షంలోపు నిర్ణయిస్తాము. విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులపై ఖర్చు పెంచవలసివుంది. ఏవో కొన్ని మధ్యరకము, మైనరు ఇరిగేషన్ ప్రాజెక్టులు అమలు జరుపలేక పోరుచున్నవి. రాజోలిబండ ప్రాజెక్టు పొలాలు చూచాను. అక్కడ అభివృద్ధి బాగానేవుంది."

శ్రీ అలగేశన్ ఉదయం మల్కిగార్డెన్ ప్రమరాంబ ఆలయాన్ని చూశారు. అక్కడ ఆలయ మర్యాదలతో వారికి స్వాగతమివ్వబడింది. ఆలయ జీర్ణోద్ధరణ కార్యక్రమం చూచి అక్కడ జరుగుతున్న పనికి మెచ్చుకున్నారు. ఆంధ్రపత్రిక భక్తులనుండి ఈ కార్యక్రమానికి రు 1,21,000 సేకరించి ఇచ్చిన సంగతి మంత్రిగారికి తెలుపబడింది.

మంత్రివెంట ప్రధాన ఇంజినీర్లు, శ్రీ లక్ష్మీపతి, శ్రీ వి. ఆర్. వెంకట్రామన్‌గార్లు వున్నారు. ధర్మదాయాల కమిషనర్ శ్రీ పైడి లక్ష్మయ్య, దేవాలయాధికారులు ఆలయంవద్ద స్వాగతము ఇచ్చారు.

పొన్నూరు నడ్లానికి శ్రీ అలగేశన్, శ్రీశైలంలో సిబ్బంది గృహాలకు శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

శాసన పరిషత్

హైదరాబాద్, డిశంబర్ 18: వ్యవసాయ మంత్రి శ్రీ ఎ. బలరామరెడ్డి ప్రతిపాదించిన వ్యవసాయ విశ్వవిద్యాలయం బిల్లును సెలెక్టు కమిటీకి పంపుటకు ఆమోదించిన తరువాత ఆంధ్రప్రదేశ్ శాసనపరిషత్ ఇవాళ నిరవధికముగా వాయిదాపడింది.

సభను వాయిదావేస్తూ జాతీయ రక్షణనిధి వసూలుకు సర్వశక్తి వినియోగించి కృషిచేయవలసిందిగా సభ్యులకు అధ్యక్షులు శ్రీ మాడపాటి హనుమంతరావు విజ్ఞప్తిచేశారు.

ఆత్మవసరపరిస్థితి వున్నంతకాలము తాము ప్రతివేతనం రు 100 లు రక్షణనిధికి విరాళముగా ఇవ్వదలచినట్లు అధ్యక్షులు ప్రకటించారు. ఉపాధ్యక్షులు శ్రీ జి. ఎస్. రాజు తమ వేతనశేషము అలవెన్సు రు 750 లు ప్రతినెలా రక్షణనిధికి ఇవ్వదలచినట్లు ప్రకటించారు. ఆ పద్దులుంది సభ్యులు రు 10 లు నుండి నెలకొకమారుకు విరాళాలుగా ప్రకటించారు.

చుసుల్ వద్ద చైనా వాహినికి భారత సేనల ఆనకట్ట

చుసూల్, డిసెంబరు 17: లడక్‌లో అక్కడక్కడ విసిరేసినట్లున్న చిన్నచిన్న భారత చౌకీలను చేజిక్కించుకొన్న చైనా సేన, విజయాతిశయంతో 'అక్టోబరు 24-న చుసూల్‌లోటీ తాగుతాము' అని ప్రగల్భాలు పలికింది.

కాని భారత సైనిక జోడుం కౌశల్య ప్రతాపాలు చైనావారి కలలు కేవలం పగటి కలలు అయేటట్లు చేశాయి. రెజాంగ్‌లా, గురుంగ్ గుట్టలపై గల మన స్థావరాలను పట్టుకొనేవరికే వీడెనిమిది వందల మందిని బలిపెట్టవలసి వచ్చేవరికి చూసుల్ కొరకరాని కొయ్య అనే భావం చైనావారికి కలిగి వుండాలి. దానితో వారు ఇక ముందుకు తూగలేదు.

రెజాంగ్‌లా, గురుంగ్ గుట్ట స్థావరాలు చుసూల్ సమీపంలోనివి. మొదటిది 18 వేల అడుగుల ఎత్తునవుంది. అక్కడ 120 మంది అహీర్‌లు తుదివరకూ పోరాడారు. పదిహేనైందు మంది మాత్రమే మిగిలిన తరుణంలో వారు తమ స్థానాలలోనుంచి వెలికి వచ్చి చైనావారితో బాహా బాహీపోరాటానికి తలపడ్డారు. ఒక అహీర్ ఒక చైనా సైనికుణ్ణి అమాంతంగా ఎత్తి వేలకేసి కొట్టారు. అరేడుగురు అహీర్లను చైనావాళ్ళు పట్టుకొన్నారు. గాయపడి వున్నప్పటికి కూడా ఆ అరేడుగురు చైనా వాళ్లను కుప్పలుగా పడ్డంచుకొని వచ్చారు.

ఒక నాయక్ చాలా తీవ్రంగా గాయపడ్డాడు. అతడు పడిపోయాడనే చైనావాళ్లు అనుకొన్నారు. అనుకొని అతనిమీద కిర్పనాయులు పోసి నిప్పు అంటించారు. మంటలు చేతులకు తాకుతూంటే అతనికి స్పృహవచ్చింది. గాభరాలేని సైనున్న బట్టలను అవతల పారవేశాడు. కాళ్లమీదా చేతులమీద 9 చోట్ల తుపాకి గుళ్ళవల్ల అయిన గాయాలువున్నా వెనక్కి నడిచివచ్చేందుకు అతను ప్రయత్నించాడు. కాని అ ప్రయత్నంతో ఇనక వాటంగా వున్న గుట్టమీదినుంచి 400 గజాలు క్రిందికి దొర్లివచ్చాడు. మళ్ళీలేచి 6 మైళ్ళు నడిచి తన మూంస్థావరానికి చేరాడు. ఇప్పుడు అతడు ఒక సైనిక ఆస్పత్రిలో కోలుకొంటున్నాడు.

గురుంగ్ గుట్ట మీద గూర్కావటాలం కూడా చివరివరకూ పోరాడి చైనావాళ్ళకు చాలా నష్టం కలిగించింది.

ఈ రెండుపోరాటాల సంగతి అటుండగా అసలు సినలియుర్డం చుసూల్‌వద్ద జరిగింది. అక్కడ మనసేన, 'ఆగ్నేయాస్త్రాలు'ను బాగా సమీకరించింది. మన శతఘ్నిదళం సైనికులు కమురూపుమేరలో కనిపించిన ప్రతి దానిపీ కాల్చి పారవేశారు. చైనావాళ్ళు ఒక 'డివిజన్' బలంతో చుసూల్ పదిపదాలు ముట్టడించినా సిలాయనం చిత్తగించవలసి వచ్చింది.

చుసూల్‌లోని విమానాశ్రయం చైనా కాల్పులవల్ల దెబ్బతింది. మరమ్మతు ఇంకా జరగలేదు. ప్రస్తుతం అ ప్రాంతం ఎవరికీ చెందనట్లు వున్నది. మన గస్తీదళాలు అటు వైపు వెడితే, బరిదాపుల్లో చైనా గస్తీదళాలు కనిపిస్తున్నాయి. మనకాళ్ళనుచూచి వాళ్ళు వెనక్కి తగ్గుతూవున్నారు.

చుసూల్ ఇవ్వడు నిమ్మకు నీరెత్తినట్లు నిబ్బరంగా వుంది. ఈ యుద్ధంలో ముఖ్యంగా గుర్తుంచుకోవలసిందేమిటో ఒక సీనియర్ ఉద్యోగి ఇట్లా చెప్పారు: మన స్థావాలు ఒకదానికొకటి ఆందివుచ్చుకొన్నట్లుగా లేవు. పదిమైళ్ళ సైనికుమేర చెదురు చెదురుగావుండి మన సేన పోరాడింది. చైనావాళ్ళకు వారి స్థావరాలవరకూ రోడ్లు వున్నాయి. మనకు అవి లేవు. వాళ్ల సైనికులు అయిదారాలు వగైరా యాక్సుగాలపై తెప్పకొంటే, మన సైనికులు ఎవరివారే మోసుకు పోవలసి వచ్చింది. మొత్తంమీద చుసూల్‌వద్ద చైనావాళ్ళు గట్టిదెబ్బ తిన్నారు. మన తడాఖా ఏమిటో తెలిసివుంటుంది. అందుకనే మళ్ళా వచ్చివుండరు.

లడక్‌లో పోలాటానికి, సిపాలో పోరాటానికి చాలా తేడా వుంది. లడక్‌లో పర్వతాలు చాలా ఎత్తయినవి. 19 వేలు, 20 వేల అడుగులు ఎత్తువుండే పర్వతాలపై పోరాటం ప్రదేశంలో ఇంకెక్కడా జరిగివుండదు. ఇక్కడ శీతోష్ణస్థితి కూడా చాలా విపరీతంగా వుంటుంది.

చైనా 2 డివిజన్ల సేనను ఇక్కడ పరీక్షించింది. వారివైపు ప్రదేశం సమతలంగా వుండటంవల్ల స్థావరాల కన్నిటికీ 750నుంచి 800 మైళ్ళవరకూ రోడ్లువేశారు.

మనకా సదుపాయంలేదు. మన స్థావరాలు ఎత్తయిన కొండలమీద వున్నాయి, పైగా అగ్రస్థావరాలు సైనికదృష్ట్యాగాక రాజకీయ దృష్ట్యా ఏర్పాటుచేసినవి. చాలావాటిల్లో పదిహేను ఇరవైమందికి మించిలేరు. వారికి వున్న ఆయుధాలుకూడా చిన్న చిన్నవి. వాళ్ళంతా కూడా సైనికులుకాదు. చాలాచోట్ల జమ్మూ కాశ్మీర్ ప్రజాసైన్యానికి చెందినవారూ, కేంద్ర పోలీసుదళానికి చెందినవారూ వున్నారు.



బోండిలా వద్ద చైనా సైన్యాల తిష్ఠ

మూనావద్ద స్థావరం ఏర్పాటు

బోండిలా, డిసెంబరు 17: బోండిలాకు 12 మైళ్ళదూరంలో వున్న మూనా వద్ద చైనావారు మమ్మీ స్థావరాన్ని ఏర్పాటు చేసుకొనివున్నట్లు అక్కడినుంచి వచ్చిన ప్రజలు చెబుతున్నారు.

ఇది దరాంగ్ జరాంగ్‌కు పోయేదారిలో వుంది. మూనావద్ద 40-50 మంది చైనా సైనికులు తుపాకు కనిపించారని ఈ వచ్చిన భావం చెబుతున్నారు.

వీరు చెబుతున్న దాన్నిబట్టి దరాంగ్ జరాంగ్‌వద్దగూడా చైనాసైన్యం కొంత వున్నట్లు తెలియవస్తున్నది.

బోండిలాకు భారత పరిపాలకులు వచ్చినట్లు చైనావారికి తెలుసునని, తాము మూనా వద్ద వున్నట్లు చెప్పవద్దని వారు తమ్ము బ్రతిమిలాడారనిగూడా ఈ గ్రామస్థులు తెలియజేస్తున్నారు.

భారత అధికారపునరుద్దీపికి చిహ్నంగా బోండిలాలో జాతీయ పతాక ప్రతిష్ఠ

చైనా దురాక్రమణపట్ల ప్రజల ఆగ్రహం: శిస్తు మాఫీ చేస్తూ అధికారి ప్రకటన

బోండిలా డిశంబరు 18:

నీఫా ప్రాంతంలో కామెంగ్ డివిజన్ ముఖ్యపట్టణం బోండిలాలో నిన్న భారత జాతీయపతాకం ఎగిరి రెపరెపలాడింది. బోండిలా రాజకీయోద్యోగి శ్రీ జోహ్రి స్థానికులు, కామెంగ్‌లోని తెగలనాయకులు జయజయ ధ్వానాలు చేస్తూవుండగా జాతీయపతాకాన్ని తమ కార్యాలయంమీద ఎగురవేశారు.

ఈ సందర్భంలో అక్కడి వివిధ తెగలనాయకులు చేసిన ప్రసంగాలనులట్టి, నీఫా తెగలు తమకు ఎంతో అనుకూలంగా వర్తించాయని, తమ్ము గౌరవ మర్యాదలతో సాగనంపామనిచైనా సాగిస్తున్న ప్రచారం ఎంతటి అబద్ధమో వ్యక్త అవుతున్నది.

షెర్దుక్పెన్, భావా, మింసా తెగల నాయకులు భారత రాజకీయోద్యోగికి ఘనమైన స్వాగతాన్ని, ఇవ్వడమేగాక, తిరిగి భారత పరిపాలన ఏర్పడినందుకు ఆనందాతి రేకతను ప్రకటించారు. అంతేగాక అన్ని తెగలలోను ఐకమత్యాన్ని పెంపొందించి, చైనా దురాక్రమణ దారులను నిరోధించి ఎదిరించడంలో భారత ప్రభుత్వానికి, భారత సైన్యానికి చెదోడు వాదోడుగా పనిచేయగలమనికూడా వారు హామీ ఇచ్చారు.

రాజకీయోద్యోగి శ్రీ జోహ్రి చైనా రండయాత్రవల్ల ప్రజలకు కల్గిన నష్టాన్ని దృష్టిపెట్టుకొని ఒక సంవత్సరం వరకు శిస్తు మాఫీ చేశారు.

ఈ ప్రాంతంలో ప్రజలు చైనా రాక్షసుల చేతుల్లోపడిన బాధలు ఏమో ఇప్పుడిప్పుడు బయటపడుతున్నాయి. ప్రజలను ఆరాతీసులు గ్రామాల్లోంచి ఎట్లా బారించి వెళ్ళకొట్టింది గమనిస్తే హృదయవిదారకంగా వుంటున్నది. కొన్నిచోట్ల జనం పాడరక్షలు, పంటగన్నెలు, ఇతరసామానులు పదిలిపెట్టి పారిపోయిన చిహ్నాలు కన్పిస్తున్నాయి. భకు అనే గ్రామంలో ఇళ్లన్నీ ఫిరంగి దెబ్బలుతిని దెబ్బతిన్నాయి. బలులు, సామానులు రోడ్లమీద నిరపయోగపడి వున్నాయి. అక్కడి సినం వాడే బల్లు, ప్రభుత్వ శకటాలూ విరిగి, దెబ్బతిని రోడ్డుమీద వున్నాయి. జనం హడలుకునే పెట్టెలన్నీ ఖాళీగా పడివున్నాయి. దీన్నిబట్టి చైనావేసలు ఈ ప్రాంతంలో దోపిడీలు సాగించారని, ప్రజలకు దోచుకున్నారని విదితం అవుతున్నది.

బోండిలాపట్టణం పరమ నిర్మానుష్యంగా వుంది. ఇక్కడగూడా చైనాసేనలు పాడ్డ దేవాలయంలోని వెండిదీపాలను, ఇతర నిలువనగల సామానులు దొంగిలించుకుపోయారు 40 మంగాల అస్పత్రిని. మంచాలను, ముఖ్యమైన సామగ్రిని, స్ప్రింగ్ మంచాలను తరలించుకుపోయారు.

బోండిలాను ఖాళీచేస్తేప్పుడు భారత అధికారులు అక్కడ 3 నెలకిత పరిపోయే తావర పదార్థాలను వదిలిపెట్టివచ్చారు. చైనావారు రాటినిగూడా దొంగిలించారు.

ఇక్కడి రాజకీయోద్యోగి కార్యాలయానికి "ఇంటివారులేరు దూరంగా వుండండి" అన్న బల్లను చైనావారు కట్టివుంచారు. తిరా ఇప్పుడు దానిని తెరిచిచూస్తే అందులోని కుర్చీ చేశారు.

విజయ సాధనకు ప్రతి పౌరుని ప్రతిజ్ఞ ఎక్కువగా ఉత్పత్తి ఎక్కువగా పొదుపు

లను బల్లను అన్నింటిని చైనాసేనలుఎత్తుకు పోయినట్లు తేలిపోయింది.

సిఖాంగ్‌అనే గ్రామంవద్ద చైనాసేనలు ప్రజలను ఇల్లుకదిలితే కాల్చి చంపుతామని, గ్రామందాటి భారతదేశపు సైదానాలలోకి వెడితే నిలువునా సేల్చగలమని బెదిరించాయి. కాని ప్రజలు రాత్రివేళల్లో వారి కన్నుగప్పి రహస్యప్రదేశాలలో చేరి బ్రతుకుకు తలదాచుకొన్నారు. అగ్రామంనుంచి చైనాసేన కదిలి ఇంకావారంలో జులు కాలేదు. అక్టోబరు 18 నుంచి అప్పటిదాకా ఆ సైన్యం కొంత అక్కడేవుంది.

రాజకీయోద్యోగి శ్రీ జోహ్రి ఇక్కడకు మొన్న ఆదివారంనాడు వచ్చారు. తమ అధికారమందిరంపై జాతీయపతాకాన్ని ఎగురవేశారు. దాదాపు 50 మంది ఈ పతాకారోహణోత్సవంలో పాల్గొన్నారు. షెర్దుక్పెన్, భావా, మింసాతెగల నాయకులుగూడా ఈ ఉత్సవంలో పాల్గొన్నారు. తాము శాంతి, ఆత్మగౌరవంతో జీవించా లనుకుంటున్నామని, చైనావారి అగడం వల్ల అందుకు ఆటంకం కల్గిందని, చైనా దురాక్రమణను నిరోధించడానికి తమ తెగలన్నీ తోడుపడతామని వారు ఈ సందర్భంతో ప్రసంగించారు. గాంధీజీ పటాన్ని పుష్పాంబరాలతో వారు అలంకరించారు. రాజకీయోద్యోగి వారికి బియ్యం, మిఠాయి, బంగారపు గొలుసులు, చెవులపోగులు, సిగరెట్లు బహుమానం ఇచ్చారు.

బోండిలాలోనేగాక, బోండిలాకు వచ్చేదారి పొడవునా గ్రామాలలో, దారిలో రహస్య ప్రదేశాలలో దాగిఉన్న ప్రజలు ముంటుకువచ్చి రాజకీయోద్యోగి శ్రీ జోహ్రికి స్వాగతం ఇచ్చారు. రాజకీయోద్యోగిని, ఇంకా ఇతర ఉద్యోగులను చూడగానే ఆనందాతిరేకాన్ని ప్రదర్శించారు. చైనావాళ్ల తమ ప్రాంతాలలో సుస్థాంతనకు ఇళ్లకుపోమని చెప్పుకున్నారు. ఇంకోచోట కొందరు తమ గ్రామాలకు పోవడానికి ఉత్సుకతమ ప్రదర్శించారు. సింఖాంగ్ గ్రామంవద్ద ప్రజలు ఆనందభాష్పాలు రాలుస్తూ రాజకీయోద్యోగికి స్వాగతం ఇచ్చారు. రాజకీయోద్యోగిని ఎప్పుడు బోండిలాలోనే వుండిపోవలసిందని కోరారు. రాజకీయోద్యోగి తిరిగి వచ్చినందుకు వారు అగరు ధూపాలతో సంప్రదాయ సిద్ధమైన ఆనందాన్ని ప్రకటించారు. పతాకారోహణోత్సవం తర్వాత అంతా జైహింద్ నినాదం

మునిసిపల్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, డిసెంబర్ 18:

మునిసిపల్ పరిపాలనశాఖమంత్రి శ్రీ అలపాటి వెంకట్రామయ్య నేడుశాసనసభకిమత్తులో 'మునిసిపల్ ఫైనాన్స్ కార్పొరేషన్' ఏర్పాటు ప్రభుత్వమువారి పరిశీలనలోవున్నట్లు వెల్లడించారు. కార్పొరేషన్ విధులు మొదలైన అంశాలుగూడా పరిశీలనలో వున్నాయని నేడు శ్రీ డి. వి. సుబ్బారావు ప్రశ్నకు సమాధానముగా మంత్రి చెప్పారు.

శ్రీ ఎస్. రామకృష్ణయ్య ప్రశ్నకు సమాధానముగా నెల్లూరు డ్రయినేజిపథకముమంజూరైందని మంత్రి తెలియజేశారు.

"శతపథకము అమలుకు రు 76.03లక్షలు నిర్వహణకు సాలీనా రు 1.02 లక్షలు అవుతుందని అంచనా. తృతీయ పంచవర్ష ప్రణాళికలో ధనాభావమువలన స్వంతధనమును వినియోగించి రు 45 లక్షలు ఖర్చుఅయ్యే మొదటిదశ నిర్మాణమునకు పూనుకోవలసిందిగా నెల్లూరు పురపాలకసంఘాన్ని కోరడమైనది" అని మంత్రి చెప్పారు.

పురపాలకసంఘము ఈ మొత్తమును ఈ క్రింది విధముగా సమకూర్చుకుంటుంది:

(1) ప్రజారోగ్య ఇంజనీరింగ్ శాఖవద్ద డిపాజిట్ చేసిన రు 5 లక్షలు.

(2) పురపాలకసంఘం వివిధ నిధులలో వుంచిన ధనము రు 7 లక్షలు.

(3) మొదటి మూడుసంవత్సరాలు సంవత్సరానికి రు 1 లక్ష చొప్పున రు 3 లక్షలు.

(4) ప్రభుత్వ హామీలో అప్పుద్వారా రు 30 లక్షలు.

ధనము అందుబాటునుబట్టి పనిజరుగునవలసి వున్నందున నిర్మాణములో జాప్యము లేదని మంత్రి చెప్పారు.

మొత్తము రు 7 లక్షలు డిపాజిట్ చేసే వరకు ఆగకుండా ఇదివరకు డిపాజిట్ చేసివున్న ధనముతో నిర్మాణమును కొనసాగించవలసిందిగా (ప్రజారోగ్య) ప్రధాన ఇంజనీరుకు పుత్తర్వులు ఇవ్వబడినవనీ, అదేవిధముగా పని నిలిచిపోకుండా వుండేనిమిత్తము మిగిలిన మొత్తమును కూడా డిపాజిట్ చేయవలసిందిగా నెల్లూరు మునిసిపల్ కమిషనర్‌ను కోరినట్లు తెలియజేశారు.

మరోప్రశ్నకు సమాధానముగా నెల్లూరుకు విస్తృత నీటిసరఫరా పథకము మంజూరు అయినట్లు మంత్రి చెప్పారు. ఈ పథకము అమలుకు రు 40.38 లక్షలు, సాలీనా నిర్వహణకు రు 81 వేలు ఖర్చు అవుతుందనీ, ఈ పథకము అమలులో అవసరమైన అలస్యము జరగడము లేదని, ఇందులు కావలసిన గొట్టాలు వచ్చాయనీ తెలియజేశారు. ఈ సంవత్సరాంతములోగా ఈ పథకము పూర్తి అవుతుందన్నారు.

మునిసిపల్ ఉద్యోగులకు పరిహారభత్యము

1961 జనాభాలెక్కలననుసరించి ఏలూరు పట్టణ జనాభా లక్షకు మించినట్లు తేలిందని, అందువలన ఏలూరు మునిసిపాలిటీ క్రింద పనిచేసే ఉద్యోగులకు పరిహారభత్యము చెల్లించేవిషయం పరిశీలనలో వున్నట్లు మునిసిపల్ పరిపాలనా శాఖమంత్రి శ్రీ అలపాటి వెంకట్రామయ్య శ్రీ సి. సర్వేశ్వరరావుకు తెలియజేశారు.

నేను మద్రాసులో కొంచెం పైలున్నపకీలుని లెండి. చిట్టితమ్ముడు చనిపోయిన నాబావమరిది కొడుకే. వాడికోసం ఏడేళ్లనుంచి వెతుకుతున్నాను. ఏళినాటికని వదలి తిరావాడునాకు దొరికేసరికి బటాచోరు. నారెండో బావమరిది వాడిని ఎత్తుకుపోయాడు.
విజయగోపాల వారి
చిట్టితమ్ముడు 21 12/62 నుండి పూర్ణా లక్ష్మి
దర్శకత్వం: తిలక్

సోమా
సెంట్రిఫ్యూగల్ పంప్ సెట్లు
అచ్చుకమునకు ఏజెంట్లు కావలెను
• నీటి వేగమును కొంచెము కొంచెముగా మార్చుచే మృదువుగా అదనపు శక్తి తగ్గించబడినది.
• శ్రేష్ఠమైన తరము నిర్మాణపై తయారీ చేయబడినది.
• ఒక్కొక్క భాగమును దాగుగా పరిశోధించబడి మన్నత.
• నాణెమైన స్పేర్ పార్ట్స్ వెంటనే దొరుకును.
వివరములకు
సోమా ప్రైవేట్ లిమిటెడ్
మునియమ్మగారు
కోయంబత్తూరు

దూమపాన ఆచారం
వెలిగే అగ్గిపుల్లను విసరరాదు!
సిగరెట్‌ను ముట్టించినప్పుడు, ప్రత్యేకంగా, ఇంటినియటగాని, గాలిలోగాని, అగ్గిపుల్లను మరియొకరికెదురుగా కొట్టకుండుట యుక్తం. మీరు అట్లుచేసే యదల, అగ్గిపుల్లతల, నారీమణి దీరెమీద ఎగిరిపడి ప్రమాదకరమగుట సంభవము.
దూమపానమునకు, బహూకరించుటకు మంచి ఆహ్లాదకరమైనవి
పనామా
Panama 20
CIGARETTES
ఇవి చివరి దమ్ము వరకూ మంచివి
గోడ్ఫ్రే ఫిలిప్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్.
భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో గొప్ప జాతీయ సంస్థ
GT 611 TEL. Greens' Advtg.

కావలెను

పలమనేరి (చిత్తూరు జిల్లా)లో ఆంధ్ర పత్రిక, సచిత్రవారపత్రిక. భారతులను వారి స్వంతబాధ్యతపై విక్రయించుకొనుటకు స్యూన్ పెందరు కావలెను.

మేనేజరు.
ఆంధ్రపత్రిక.

రిజిష్టరు ఉబ్బసం హిమాలయన్ మూలికా క్షీరపాయులతో (ఫీ. 9-1-63 పార్టు) వాడు పుచ్చుకుంటే ఉబ్బసం, రొమ్ము వడిశం పూపిరాడకపోవుట, మొదలైనవి పూర్తిగా వదుమారును. జాబులుయింగ్లీషులో వ్రాయండి

Manager, SHRI MAHATMA SIDH BABA SEVA ASHRAM, P.O. Chitrakot, U.P.

CAR FOR SALE

Ford Prefect 1947 Perfect Condition. See and purchase. Contact: Hanumantha Rao, Life Insurance Corporation, Guntur.

ప్రకటన

కృష్ణాజిల్లా, పమిడిముక్కల పంచాయితీ యూనియన్యమునగల లోకలుఫండు సత్రముకు, సత్రము గుమాస్తా ఉద్యోగమునకు నెల ఒకటికి రు. 25/లు ఫిక్సెడు అలవెన్సుమీద పనిచేయుటకు ది 31-12-1962 వ తేదీ ఉదయం 12 గంటలోగా దరఖాస్తులు కోరబడుచున్నవి. అర్హతలు:-(1) బ్రాహ్మణ వర్గస్తులు మాత్రమే దరఖాస్తు పెట్టవలయును. (2) వంటవనిచేయుట బాగుగతెలిసియుండవలయును (3) చదువనువ్రాయను బాగుగ తెలిసియుండవలెను. లేదా ఆరవతరగతి వరకైనను చదివియుండవలెను.(4)నలుబదియైదు సంవత్సరాలలోపుగా నుండవలెను. (5) దరఖాస్తుదారులు తమ స్వంత ఖర్చులపై ఇంటర్వ్యు నిమిత్తము పంచాయితీ ఆఫీసునకు పోజరుకావలెను.

(సం) జి. గంగాధరరావు బి. ఏ.
ఎగ్జిక్యుటివ్ ఆఫీసరు, పమిడిముక్కలపంచాయితీ.

ఏర్ కంప్రెసర్లు
అమ్మకము

మిక్కిలి పరిమితముగా వాడబడిన రెండు "క్లార్క్సన్ బ్రూస్ వేడ్" పార్టబుల్, డీజిల్ ఇంజన్‌తో పనిచేసే, రోటరీ (ఎల్ క్లూట్) రెండు అంచల, ఆయిల్ ఫ్రీడెడ్ ఏర్ కంప్రెసర్లు—మాడల్ WR120 1800RPM, 12కు॥అ॥. ఇవి సదరన్ B4T, 48BHP క్లార్క్సన్ వాటర్ కూలు డీసెల్ ఇంజనుతో 1800RPM యందు జతపర్చబడినది.

ఈ యంత్రములను లాగుడుబార్, ట్రెయిలర్ ఫ్రేమ్, కాంపోగేట రెండు న్యూమాటిక్ టైర్ చక్రాల బండిమీద బిగింపబడి వున్నవి. ఈ క్రింది కంపెనీవారి ఫీల్డ్ ఆఫీసును వ్యవహరించ గోరడమైనది.

ది క్రాంప్టన్ ఇంజనీరింగ్ కంపెనీ (మద్రాసు) లిమిటెడ్ 3.6.713, హిమయత్ నగర్. హైదరాబాద్ - 29.

దక్షిణ రైల్వే

టెండరు నోటీసు

టెండరు నెం. S/289/48 (FS)/63

ఇనుము, ఉక్కు తుక్కు అమ్మకం

ఫెరంబూరు, పాల్ఘాట్, మైసూరు సెక్షన్లలో ఇనరల్ స్టోర్సు డిపోలనుండియు గోల్డన్‌రాక్ వర్క్షాప్స్‌లోగల స్టోర్సు డిపోయందును, గోల్డన్‌రాక్ ఇంజనీరింగ్ స్టోర్సు డిపోయందును నిల్వవున్న రైలు కమ్మీలు, స్ప్రింగులు, స్ప్రింగులు, డాగ్ స్పైక్స్, పైబార్లు, పనికిరాకుండా గల ఫ్రేమ్స్ (ఇనుము, ఉక్కు) ఫైర్ క్రాకియ తుక్కు సామగ్రిని బహిరంగ వేలం చేసి, తిసికొనిపోవుటకు, కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్, దక్షిణ రైల్వే, అయినావరం, మద్రాసు-23 వారిచేత 11-1-'63 తేది సా॥ 3 గంటల వరకు అందుకొనబడి, అదేదినమున సా॥ 3-15 గంటలకు తెరువబడును. ఇందుకు నిర్ణయించిన టెండరు ఫారము కాపీ ఒకటికి రు. 5/- వంతున రొకముగానైనా, ఎం. ఓ. ద్వారానైనా చెల్లించి పొందవలెను. మరే విధముగా లూ సొమ్ము చెల్లించినా, అంగీకరింపబడదు. టెండరు ఫారములు 7-1-63 తరువాత అమ్మబడవు. కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్.

ప్రకటన

ఢార్జీరూం అసిస్టెంటు కోర్సులో శిక్షణ పొందదల్చిన అభ్యర్థులనుండి 1963 జనవరి 19వ తేదివరకు దరఖాస్తులు కోరబడుచున్నవి. 1963 ఫిబ్రవరి 1వ తేదీ నుండి ఈ శిక్షణ ప్రారంభించబడుతుంది.

ఎస్.ఎస్.ఎల్.సి. పూర్తిచేసిన అభ్యర్థులు ఈ కోర్సులో ప్రవేశానికి అర్హులవుతారు. విశాఖపట్నంలోని కింగ్ జార్జి ఆసుపత్రి మూపరింటెండెంటు కార్యాలయంనుండి నిర్ణీత దరఖాస్తు ఫారాలను, ఇతర వివరాలను పొందవచ్చు. నిర్ణీత దరఖాస్తు ఫారాలు, యితర వివరాలకై సంపే దరఖాస్తులో స్వంత పిన వలసినవి కవరు, 0-50 న.పై. చెల్లించిన పోస్టలు చిరునామా జతచేయాలి. ఈ మొత్తాన్ని యేదేని ట్రజరీలోగాని, సబ్ ట్రజరీలోగాని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంపేర "XXIII-మెడికల్—జె. మిసిలేనియస్ — చెల్లింపులు" అనే పద్దులో జమచేయాలి. నిర్ణయింపబడే ప్రతి టెండరు సెట్టుకు 0-04 న.పై. అమ్మకం పన్నుగా రొక్కరూపంలో వసూలుచేయడం జరుగుతుంది.

1962 అక్టోబరు 1వ తేదీన గానీ, అ తర్వాతగానీ తహసీల్దారు సంతకంతో పొందిన సాల్వెన్సీ సర్టిఫికెటు (గజెటెడ్ అధికారి సంతకం చేసిన ప్రతిని గానీ)ను టెండరుతో జత చేయాలి.

గ్రూపుల పట్టిక

1. సరుకులు, నూనెలు
2. పాలు, పెరుగు, వెన్న, నెయ్యి
3. రొట్టె, బన్, బిస్కెట్టు.
4. మాంసం,(గుడ్లు,కోళ్ళు,చేపలువగైరా
5. ఫలాలు
6. కూరగాయలు
7. టన్, ఫ్రెడ్ వాటర్
8. బొగ్గు, వంటచెరకు.

(సం) సూపరింటెండెంటు,
యస్. వి. ఆర్. ఆర్. ఆసుపత్రి, అనుబంధ ఆసుపత్రులు, తిరుపతి.

ఆంధ్రప్రదేశ్‌లో గుర్రపు పందాలు

నిషేధం విధించేదిలేదని ప్రభుత్వం ప్రకటన

హైద్రాబాదు డిశంబరు 18: ఆంధ్ర ప్రదేశ్‌లో గుర్రపు పందెములు జరుగుతూనే, వుంటాయి ప్రభుత్వం వాటిని నిషేధించదు. ఈ విషయాన్ని నిన్న రాష్ట్ర అర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి శాసనసభలో స్పష్టంగా ప్రకటించారు.

గుర్రపు పందెములమీద పన్నువల్ల రాష్ట్రానికి రు. 183511-07 ల ఆదాయం ఈ సంవత్సరంలో వచ్చిందని,1961 లో ఈ ఆదాయం రు 138483-35 లుగా వున్నదనిగూడా ఆయన చెప్పారు.

పందెములు చూడ్డానికి వచ్చినవారు కొనే టిక్కెట్లపై విధిస్తున్న నిర్వోదపు పన్ను వల్ల 1961-62లో రు 22524-90 ల ఆదాయం వచ్చిందనిగూడా ఆయన వెల్లడి చేశారు.

క్రికెట్‌లో రెండు ఆంధ్ర టీములు

విలీనం సమస్యలేదని మంత్రి ప్రకటన

హైద్రాబాదు, డిశంబరు 18: రంజీ ట్రాఫీ క్రికెట్‌లో ఆంధ్ర, హైద్రాబాద్ జట్లుగా రెండు ఆంధ్రాటీములు పాల్గొంటున్నాయని, ఆ రెండు టీములను విలీనం చెయ్యడమనే సమస్యలేదని ఆంధ్రప్రదేశ్ అబ్కారీమంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు విన్న శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో ప్రకటించారు.

ఈ రెండు టీములు ఇట్లా వుండటాన్ని క్రికెట్ కంట్రోలుబోర్డు ఆమోదించిందని అందువల్ల ఈ రెండు టీములు ఇట్లా వున్నంతవరకు ఆంధ్రప్రదేశ్ అంతటి తరఫున ఒకేటీమును ఏర్పరచడం అనే సమస్యే రాదని గూడా శ్రీ అప్పారావు చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌నుంచి ఒకే మంచి టీమును పంపడం మంచిదికాదా అనగా, అందుకు క్రికెట్‌బోర్డు పూనుకోవాలని, వారు పూనుకొనే దాకా ఏమి చేయడానికి లేదని ఆయన సమాధానం ఇచ్చారు.

మైసూరుపై మద్రాసు గెలుపు

మద్రాసు, డిశంబరు 18: ఇక్కడ జరుగుతున్న దక్షిణ మండలం రంజీట్రాఫీ క్రికెట్‌లో మైసూరుపై మద్రాసు ఘనవిజయాన్ని సాధించింది. చివరి స్కోరులు ఇట్లావున్నాయి. మద్రాసు 176; 198; మైసూరు 120; 102.

1963-64 సంవత్సరానికి అనుపత్రికి అవసరమైన ఆహార పదార్థాలు ఇతరవస్తువులనరఫరాకై టెండర్లు

1963 ఏప్రిల్ 1వ తేదీ నుండి 31 మార్చి 1964 వరకు తిరుపతిలోని యస్. వి. ఆర్. ఆర్. ఆసుపత్రికి, ఇతర అనుబంధ ఆసుపత్రులకు దిగువ తెల్పిన వస్తువులను సరఫరా చేయడానికి రెండు ప్రతులలో సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. 1963 జనవరి 7వ తేదీ సోమవారం మా॥ 2 గంటలలోపుగా, తిరుపతిలోని యస్. వి. ఆర్. ఆర్. ఆసుపత్రి, అనుబంధ ఆసుపత్రుల సూపరింటెండెంటుకు అందుచేయబడి, అదేదినమున సా॥ 3-15 గంటలకు తెరువబడును. ఇందుకు నిర్ణయించిన టెండరు ఫారము కాపీ ఒకటికి రు. 5/- వంతున రొకముగానైనా, ఎం. ఓ. ద్వారానైనా చెల్లించి పొందవలెను. మరే విధముగా లూ సొమ్ము చెల్లించినా, అంగీకరింపబడదు. టెండరు ఫారములు 7-1-63 తరువాత అమ్మబడవు.

1. సరుకులు, నూనెలు
2. పాలు, పెరుగు, వెన్న, నెయ్యి
3. రొట్టె, బన్, బిస్కెట్టు.
4. మాంసం,(గుడ్లు,కోళ్ళు,చేపలువగైరా
5. ఫలాలు
6. కూరగాయలు
7. టన్, ఫ్రెడ్ వాటర్
8. బొగ్గు, వంటచెరకు.

(సం) సూపరింటెండెంటు,
యస్. వి. ఆర్. ఆర్. ఆసుపత్రి, అనుబంధ ఆసుపత్రులు, తిరుపతి.

జనవరి 6, 7 లలో ఆంధ్రతో ఆట

మద్రాసు, డిశంబరు 18: జనవరి 6, 7 లలో మద్రాసుజట్టు, ఆంధ్రజట్టు ఇక్కడే రంజీ ట్రాఫీ పోటీలో పాల్గొంటారు. మద్రాసు జట్టులో ఏ. సి. కృపాల్‌సింగ్ (కెప్టెన్), గోపీనాథ్; యు. ప్రభాకరరావు; బి. ఆర్. మోహన్‌రాయ్; పి. కె. బలియప్ప; వి. వి. కుమార్; ఎం. శ్రీనివాసన్; ఏ. జి. మిల్కాసింగ్; ఎన్. వి. ఎన్. మణి; హబీబ్ అహ్మద్; ఏ. ఎన్. కృష్ణస్వామి; 12వ మనిషి టి. ఎం. మురారి; రిజర్వులు ఆర్. చంద్రశేఖరన్, జి. థామస్‌లు పాల్గొంటారు.

జాతీయ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్పు ఆట

డిశంబరు 23 నుంచి బెంగుళూరులో

బెంగుళూరు, డిసెంబర్ 18: జాతీయ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలు డిశంబరు 23 నుంచి బెంగుళూరులో కంఠీరవా స్టేడియంలో ప్రారంభం అవుతాయి.

ధరల స్థిరీకరణకు ప్రభుత్వ చర్యలు

కాంగ్రెస్ ఉపసంఘ సమావేశంలో వివరణ

న్యూఢిల్లీ డిసెంబరు 12: ధరలు పెరగకుండా చూసేందుకు ప్లానింగ్ కమిషన్ నిర్దేశించిన కార్యక్రమాన సారం, దేశం అంతటా వినియోగదారుల సహకార సంఘాలను ఏర్పరచే విషయమై కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నదట.

పార్లమెంటు కాంగ్రెస్ పక్షంధరల ఉపసంఘ సమావేశంలో ప్లానింగ్ శాఖ సమంత్రి సి. ఆర్. పట్టాభిరామన్ ఈ సంగతి తెలియజేశారు.

ఆహార వ్యవసాయ మంత్రిత్వశాఖ ప్రతినిధిగా ఈ సమావేశానికి హాజరైన డాక్టర్ రామసుభాగ్ సింగ్, ఆహార ధాన్యాల పంపిణీకి సంబంధించినంతవరకూ ఈ సహకార సంఘాలు ఇప్పుడు అమలులో వున్న ఏర్పాట్లకు (అంటే దుకాణాలు) అనుబంధంగా వుండేటట్లు చూడాలనీ, వాటికి ప్రత్యామ్నాయంగా వుండేటట్లు కాదనీ అన్నట్లు తెలిసింది.

ప్లానింగుమంత్రి గుల్జారీలాల్ నందా ధరల స్థిరీకరణకు తీసుకుంటున్న వివిధ చర్యలను వివరించారు. రాష్ట్రాల నుంచి వివరాలన్నీ సేకరించటమే పుతున్నదని చెప్పారట.

ధరల భారణి గురించి అధికారవర్గాలనుంచి సమాచారం సేకరించటానికి ఏమి చేయ వలసిన ఏర్పాట్లు ఈ ఆయన తెలిపినట్లు తెలిసింది. బాడుగదారులలో కొంతమందిని ఏరి వారికి కొన్ని ఫిర్యాదులు పంపుతారు. వాళ్లు తమకు ఏయే వస్తువులను ఏయేధరలకు కొన్నదీ అభిప్రాయాలతో ఉదహరించి, వాటిని ఆయా అధికారులకు పంపవలసి వుంటుంది. ఆ విధంగా వస్తువుల ధరలు వాస్తవంగా ఎట్లా వుంటున్నదీ ప్రభుత్వానికి తెలుస్తూవుంటుంది.

పాక్ ప్రచారం

రాయబారి చాగ్లా ఖండన

లండన్, డిశంబరు 18: భారత్ పాకిస్థాన్‌ను ఎన్నడూ బెదిరించలేదని భారతకు పాకిస్థాన్‌ను దురాక్రమణ చేసే ఉద్దేశాలు ఉన్నాయనటం హాస్యాస్పదమని లండన్‌లోని భారత రాయబారి శ్రీ ఎం. సి. చాగ్లా నేడు 'టైమ్స్'లో వెలువడిన లేఖలో తెల్పారు.

భారత్‌పై పాకిస్థాన్ దాడి జరిపిన ఈ తరుణంలో భారత్‌ను ఆదుకోవటానికి ముందుకువచ్చి బ్రిటన్, అమెరికా దేశాలను పాకిస్థాన్ ఆక్షేపించటం వింతగా ఉన్నదని వారు వ్రాశారు. ఎంగుకంటే పాకిస్థాన్ అంతర్జాతీయ కమ్యూనిజాన్ని ఎదుర్కోవటానికి ప్రత్యేకంగా సెలకొల్పబడ్డ సైనిక కూటములో సభ్యురాలు.

భారత్‌కు కలిగిన ప్రమాదం ప్రపంచ శాంతికి భంగకరమని చేసే ఆరోపణకి అన్నిటికన్నా ప్రాధాన్యతనిచ్చి పాకిస్థాన్ తోటి మిత్రరాజ్యాలైన బ్రిటన్, అమెరికా దేశాలవలె భారత్‌తో సహకరించాలని శ్రీ చాగ్లా విన్నవించారు.

కాశ్మీరు సమస్యపై భారత్, పాకిస్థాన్ దేశాలమధ్య సామరస్యం కాని లేకపోవటానికి శ్రీ కాండీస్ జరిపిన కృషిని కొనియాడుతూ సోమవారం పాకిస్థాన్ రాయబారి 'టైమ్స్'లో వ్రాసిన లేఖకు ఇది సమాధానం.

ప్రభుత్వోద్యోగాలకు పచ్చే బుద్ధిమంతులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 17: పెరల్ హార్బరు విశాఖపట్నంలోనిది; మానవశరీరానికి బ్లడ్ బ్యాంకు అని పేరు; ముస్సోలిని దీపాన్ని కనిపెట్టిన వ్యక్తి—ఇవి ఎస్. ఎస్. ఎల్. సి. ప్రమాణంకంటె 4వ తరగతి ఉద్యోగ పరీక్షల్లో కొందరు వ్రాసిన సమాధానాలని నేడు శాసనసభకు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమీషన్ 1960-61 సంవత్సరానికి సమర్పించిన నివేదికలో వెల్లడి చేయబడినాయి.

మరికొన్ని సమాధానాలు: జిన్నా గొర్రెల్లా ఉద్యమాన్ని లేవదీసిన వ్యక్తి; మీనన్ భారత్‌లోని సమైక్య ఆరల్ రిపబ్లిక్‌రాయబారి; నర్గీస్ అస్సాంగవర్నర్.

పెక్కుమంది అభ్యర్థులకు వ్యాకరణ జ్ఞానంశూన్యమని మాటం వర్ణక్రమం రాదని పరీక్షకులు తెల్పినట్టు నివేదిక వెల్లడి చేసింది.

బి. ఏ. (ఆనర్సు) ప్రమాణం కల మొదటి గ్రూపు సర్వీసు పరీక్షల్లో పెక్కుమంది అభ్యర్థుల ఇంగ్లీషుతప్పుల తడకగా ఉన్నట్టు వెల్లడయింది. కొద్దిమందికి మాత్రమే భూతభవిష్యద్వర్తమానాల పాండిత్య, సరియైన వాక్య నిర్మాణం తెలిసినట్టు సమాధానాలు వెల్లడి చేశాయి.

ఉర్దూ భాష, సాహిత్యంలో ప్రమాణం మొత్తంమీద తక్కువగా ఉన్నది.

వ్యవసాయ విశ్వవిద్యాలయం బిల్లు

సెలెక్టుకమిటీకి శాసనసభ నివేదనం

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 17: ఆంధ్రప్రదేశ్ శాసనసభనేడు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం బిల్లును 32 మంది సభ్యులు (శాసనసభమండి 24 గురు, పరిషత్‌నుండి 8 మంది) తో కూడిన సెలెక్టు కమిటీ పరిశీలనకు పంపారు,

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంకు (నిర్మాణం) బిల్లును ప్రాంతీయ సంహానికి పంపాలని కూడా శాసనసభ నిశ్చయించింది.

శాసనసభ నీళ్గిరీముగూరు 20 కోట్ల వరకు అప్పుచేయుటకు ఎలెక్ట్రిసిటీ బోర్డుకు అనుమతిఇచ్చే త్రీ డ్యామ సము తీర్మానమును ఆమోదించారు. ఈ తీర్మానమునుశ్రీ గేసన్ విద్యుత్‌కాళలమంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి ప్రతిపాదించారు.

సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి అధ్యక్షస్థానంలో వున్నారు,

వ్యవసాయ విశ్వవిద్యాలయం బిల్లు పై చర్చలో శ్రీయుతులు ఎ. సర్వేశ్వరరావు, కె. వి. నారాయణరెడ్డి, కె. పున్నయ్య, రామచంద్రరావుదేశపాండే, పేటబాపయ్య, కె. సుబ్బారావు, జి. బాలిరెడ్డి, వావిలాలగోపాలకృష్ణయ్య డి. సీతారామయ్య బిల్లుకు పార్టీపరంగా విశ్వవిద్యాలయం భారతీయ పరిస్థితులకు అనుగుణముగా వుండాలన్నారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య అత్యవసర పరిస్థితి ఏర్పడినందున ప్రభుత్వానికి ఆర్థిక సహాయం చేసేలవకాశము వుండకపోవచ్చని అందువలన ఈ బిల్లు కొంతకాలము ఆగవచ్చని అన్నారు.

చర్చకు సమాధానము ఇస్తూ వ్యవసాయమంత్రి ఏ పరిస్థితులలో ఈ బిల్లును ప్రతిపాదించినదీ తెలియజేశారు. సమస్త పరిశీలక సంఘానికి పంపుటకు సభవారు అంగీకరించినందున శాసనసభనుండి ఈ క్రింది వారిపేర్లను మంత్రి సూచించారు.

వ్యవసాయ మంత్రి శ్రీ ఎ. బలరామరెడ్డి, ప్రణాళికల మంత్రి డాక్టర్ యం. చెన్నారెడ్డి, సమాచార, న్యాయశాఖల మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు, శ్రీయుతులు కె. పున్నయ్య, పేటుల వీరభద్రరావు, పి హెచ్. రామయ్య చౌదరి, యస్, వెంకటరావు, సిద్ధయ్య నాయుడు, ఇ. అయ్యపు రెడ్డి, వి. వెంకట రెడ్డి, కె. శాంతయ్య, కె. రంగధామ, భీమారావు, విశ్వేశ్వర రావు, డి. సీతారామయ్య, జె. యల్. యస్. చౌదరి, కె. బుచ్చయ్య, యస్. మోహన్ రావు, మల్లు సుబ్బారెడ్డి, పి. నారాయణ రెడ్డి, డి. గోపాలరాజు, ఇ. బలరామి రెడ్డి, కె. వి. నారాయణ రెడ్డి, శ్రీమతి సుమిత్రాదేవి.

ఆ తరువాత సభవారు ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి ప్రతిపాదించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకారబ్యాంకు నిర్మాణ బిల్లును ప్రాంతీయ సంఘమునకు పంపారు.

శాసన పరిషత్తుగూడా ఈ బిల్లును పరిశీలక సంఘానికి పంపడానికి ఆమోదించింది,

పరిశీలక సంఘంలో పనిచేసేందుకు పరిషత్తునుండి శ్రీయుతులు కె. సుబ్రహ్మణ్యం పి. సురవారెడ్డి, యస్. గోవిందరాజులు ఆదినారాయణరావు, ఆదికేశవులునాయుడు, షేక్ గాలిబ్ టి. యస్. రామారావు, బి. నారాయణమూర్తిగార్లు సభ్యులుగా నియమించబడినారు.

రక్షణ నిధికి దేవాలయాల విరాళం

గుంటూరు, డిసెంబర్ 16: తంజావూరు, తిరుచ్చి జిల్లాలలో దేవాలయాలు దేవాదాయ సంస్థలు రక్షణనిధికి 3505 గ్రాముల బంగారాన్ని, 85 వేల రూపాయల డబ్బును విరాళంగా ఇచ్చాయి. ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ నాడార్ ఈ మొత్తాలు వసూలు చేశారు.

ఇదిగాక రక్షణపత్రాలలో ఈ దేవాలయాలు, ఈ దేవాదాయ సంస్థలు మరో 13862 గ్రాముల బంగారాన్ని, 325900 రూపాయల డబ్బును పెట్టాయి.

గుంటూరు రోటరీ క్లబ్బు 10 వేల రూపాయలు విరాళం ఇచ్చింది.

అటు శత్రువుతో ఇటు ప్రకృతితో తీవ్రప్రతిఘటన

లడక్‌లో భారత సేనల పోరు తీరు

కే, డిసెంబరు 17:

చరిత్రలోనే అసమాన దేశభక్తితో మన జవానులు మంచు కురిసే పర్వతప్రాంతాలలో గస్తీతిరుగుతూ, ఉన్నత హిమాలయ పర్వతశ్రేణులను రక్షించుకొనడంలో భారతదేశం వజ్ర సంకల్పాన్ని వ్యక్తంచేస్తున్నారని ప్రెస్ ట్రస్టు ఆఫ్ ఇండియా ప్రత్యేకవిలేఖరి తెలియజేస్తున్నాడు.

హిమాలయాలలో ఇప్పుడు తుపాకీ పేలకపోతున్నప్పటికీ భారతీయ జవానులు 18 వేలు 21 వేలు ఎత్తుగల పర్వతాలలో సున్నాకంటే తక్కువ ఉష్ణోగ్రతలో అహర్నిశలు కనిపెట్టి ఉంటున్నారు. చైనా మూకలు గత అక్టోబర్ మాసంలో చిన్న చిన్న పరిపాలనా స్థానరాల మీద హఠాత్తుగా విరుచుకుపడినట్లు, ఇక మీదట విరుచుకుపడలేరు.

దేశంలో అధిక ఉష్ణోగ్రతగల మైదాన ప్రాంతాలనుంచి వచ్చిన జవానులు, కొద్దివారాలలో మంచుకొండలకు అలవాటుపడి, అటు చైనీయులతోను, ఇటు ప్రకృతితోనూ కూడా పోరాడటానికి ఎలా సంసిద్ధులయ్యారన్నదే ఆశ్చర్యకరమైన విషయం. చేతులు కొంకర్లుపోయే చలిలో, గంటకు 60 కిలోమీటర్లు వేగంతో వీచే ఘూర్ణిమిశితగాలుల తాకిడికి తట్టుకుని ప్రపంచంలోకెల్లా ఎత్తయిన పర్వత శిఖరాలమీద అంతటి స్థిర సంకల్పంతో, చిరునవ్వుతో వారు కావలి ఉంటున్నారు.

16,500 అడుగుల ఎత్తున ఉన్న అగ్రస్థావరంవద్ద కొందరు సిఖ్ సైనికులు చెడుగుడు ఆడుకోవటం ఈ విలేఖరి స్వయంగా చూచాడు. అక్కడ అన్నలు గాలి పీల్చుకొనటమే కష్టం; వాళ్లుగు అడుగులువేసేసరికి మైకం కమ్ముతుంది. కాని సైనికులను ఈ చిక్కులేవీ బాధించటంలేదు. పంజాబు మైదానాలలోని తమ గ్రామాలలో ఆడుకునేటప్పుడు ప్రదర్శించే ఉత్సాహాన్నే ఇప్పుడూ ప్రదర్శిస్తున్నారు.

జవానులధైర్యం, సామర్థ్యం అమూల్యమైనవి. వారికితగిన ఆయుధాలుఉంటే చైనీయులేకాదు, ప్రపంచంలో ఏసైన్యంకూడా వారికి తోడ్డనదికాదు. దేశాన్ని రక్షించే సామర్థ్యంవారికి ఉంటుంది.

భారతీయ జవానులు విజయం సాధించగల మన్న ధీమాతో ఉన్నారు.

లేవట్టణం ఇటీవల కొద్దిమాసాలక్రితం వరకూ కూడా నిద్రమత్తుగానే ఉండేది. పర్వతాలమీదుగా ముంచుకువచ్చిన ప్రమాదాన్ని ఇప్పుడు బాగా అవగాహనచేసుకున్నది. లడక్ ప్రజలు బలిష్ఠులు, శాంతచిత్తులు. వీరు ఇప్పుడు ఇతోధికంగా హోమ్‌గార్డు దళంలో చేరుతున్నారు. వారికి ప్రాథమిక సైనిక శిక్షణ లభిస్తోంది. దేశరక్షణ కృషిలో జవానులకు చేదోడుగా ఉండవలసిందని వారి నాయకుడు, జమ్ము, కాశ్మీర్ ప్రభుత్వం రిడక్ వ్యవహారాల మంత్రి కుషక్‌బకులా వారికి ఉద్బోధించారు.

19 నేలు, 20 వేలు అడుగులఎత్తున ఉన్నప్రాంతాలలో రోడ్లు ఎంతెనరు నిర్మించటంలో భారతీయ జవానులు అత్యద్భుతమైన చాకచక్యం ప్రదర్శించారు. గడ్డకట్టుకుపోయే చలిలో రోజుకు 12-14 గంటలు చొప్పున పనిచేసి, పెద్ద పెద్ద వాహనాలు రాకపోకలకు వీలుగా రోడ్లను విస్తృతంచేశారు.

లడక్‌లో చైనీయులు 1960 రేఖవరకూ ఆక్రమింతుకున్నారు.

దౌలత్‌బేగ్ ఓల్డీ చైనీయుల చేతులలోనూ లేదు, మన చేతులలోనూ లేదు.

1960 రేఖకు ఈవలి వైపున ఉన్నప్రాంతం భారతీయ సైనికుల ఆధీనంలో ఉంది. శత్రువు ముందుకు చొచ్చుకువస్తే వారు తగినబుద్ధి చెప్పగలరు.

జవానులధైర్యం, సామర్థ్యం అమూల్యమైనవి. వారికితగిన ఆయుధాలుఉంటే చైనీయులేకాదు, ప్రపంచంలో ఏసైన్యంకూడా వారికి తోడ్డనదికాదు. దేశాన్ని రక్షించే సామర్థ్యంవారికి ఉంటుంది.

భారతీయ జవానులు విజయం సాధించగల మన్న ధీమాతో ఉన్నారు.

ఇటీవల కొందరు భారతీయ, విదేశీ పత్రికావిలేఖరులు అగ్రస్థావరాలకు వెళ్లినప్పుడు, వారి టెలివిజన్ కెమెరాలు. టేప్ రికార్డులు శబ్దగ్రహణ పరికరాలు సవ్యంగా పనిచెయ్యలేదు. ఈ ప్రాంతాలలో నీరే కాక, డీసెల్ నూనెకూడా గడ్డకడుతుంది. 19 వేల అడుగులకు పైబడిన ఎత్తులో శ్వాస మంచుగా మారిపోతుంది. సంసలా కాగుతున్న తేనీటిని ఒక్క దాదాపుగుక్కలో త్రాగెయ్యకపోతే, ఒకటీ రెండు నిమిషాలలో అది ఘనీభవిస్తుంది. అగ్రప్రాంతాలలో జవానులు మంచుతుప్పు, మరగదెడతారు. ఆ నీటిని త్రాగటానికి, వంటకు వినియోగించుకుంటారు.

ఉదయంపూట ఆయుధాలన్నీకూడా చల్లగా ఉంటాయి: కొంతసేపు ఎండ తగిలితే గాని రోడ్డు నిర్మాణ పరికరాలు ఆరాటికి విమానాలుకూడా పనిచెయ్యవు.

14 వేల అడుగుల ఎత్తున ఉన్న చుమూర్‌కు వెళ్లిన పత్రికా విలేఖరులు, రివ్వున వీస్తున్న మంచుగాలిలో, వేళ్ళు కొంకర్లుపోయేచలిలో వ్రాసుకోలేకపోయారు. కాని ఈ పరిస్థితులలోనే నివశిస్తూ జవానులు, ఉల్లాసంతో, మందహాసంతో, స్థిర సంకల్పంతో దేశ సరిహద్దులను రక్షిస్తున్నారు.

శీతకాలంలో లడక్ మంచుతో కప్పబడి ఉంటుంది. కాబట్టి సరఫరాలు దాదాపు అన్నీ విమానాల ద్వారే పంపవలసి ఉంటుంది. అమెరికా, రష్యా రవాణా విమానాలు నిత్యం 20 వేలు-26 వేలు ఎత్తుగల పర్వత శిఖరాల మీదుగా ఎగిరి లేహ్‌లోని విమానాశ్రయానికి వస్తున్నాయి.

లడక్‌లోని మంచు పర్వతాలలో ఉన్న భారతీయ జవానులకు కావలసిన సాధన సంపత్తి యావత్తు ఉంది. వారికి ప్రత్యేక మంచు బూట్లు, జాకెట్లు, ఉన్ని, వాటర్‌ప్రూఫ్ దుస్తులు ఉన్నాయి. చేతులకు గ్లోవులు ధరిస్తున్నారు. ఇవికాదుగాక ఉంచి, ప్రత్యేకంగా తయారుచేసిన కోట్లుకూడా వారికి సరఫరా అయ్యాయి. ప్రొటీన్లు, కార్బోహైడ్రేటు పుష్కలంగా ఉన్న ఆహారం తగినంత అందుతోంది. మంచుకు కళ్ళు దెబ్బతినకుండా ప్రత్యేక అద్దాలు ధరిస్తారు. "మాకు కావలసిన దుస్తులన్నీ ఉన్నాయి. అన్నిరకాల తతితర సదుపాయాలు కూడా చక్కగా ఉన్నాయి." అని కొందరు జవానులుచెప్పారు.

వారు ఎంత నిబ్బరంగా ఉన్నారంటే, ఎలాంటి ఇబ్బందులను ఎదుర్కోవలసివచ్చినా బాధపడ్డట్టుంలేదు. పణ్ణుగుడు, నవ్వు, బాత్రిగా లేవు.

గ్రామ స్వచ్ఛంద రక్షక దళాల బాధ్యతలు

యస్. కె. డే. వివరణ: పథక రచనకు సన్నాహం

న్యూఢిల్లీ,డిసెంబరు 16: గ్రామస్వచ్ఛంద రక్షకదళాలు చైనా దాడిని త్రిప్పికొట్టేందుకు వలసిన శక్తిసంపదలను, మానవశక్తిని సమకూర్చగలవని కేంద్రసమాజ సంక్షేమ-పంచాయితీ రాజ్యశాఖమంత్రి శ్రీ యస్. కె. డే నేడు పంజాబ్, యు. పి, మహారాష్ట్ర, గుజరాత్, జమ్మూ-కాశ్మీరు, రాజస్థాన్, మంత్రులాంఛనప్రసిద్ధి కమిషనర్ల సమావేశంలో చెప్పారు. జాతి ఏకంగా నిలబడుతున్నదని, బలాన్ని ఆయత్తం చేసుకున్నదని, నియంత్రుత్వ వ్యవస్థకంటె మన సాంఘిక, ఆర్థిక, రాజకీయ వ్యవస్థే మిన్నయని, నిరూపించడానికి ఇప్పుడు సదవకాశం లభించిందని తెలియజేశారు.

జనవరి 26 నాటికి దేశవ్యాప్తంగా ఏర్పరిచే పథకాన్ని రూపొందించేనిమిత్తం ఈ సమావేశం ఏర్పాటయింది.

పౌరరక్షణ, ఉత్పత్తి, శిక్షణ, వగైరా గురించి ఈపథకం చాలా శ్రద్ధవహిస్తుందని శ్రీ డే వివరించారు. రాష్ట్రాల ముఖ్యమంత్రులు కేంద్రంలోవలెనే సంఘాలు నెలకొల్పాలని, సమావేశంలో అభి

చైనాతో పోరులో బ్రిటన్ అమెరికాలతో ఒప్పందం

లండన్ వాషింగ్టన్‌లకు నెహ్రూ వెళ్లాలి: మద్రాసు సభలో రాజాజీ సూచనలు

మద్రాసు, డిసెంబర్ 18:

ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ స్వయంగా అమెరికా, బ్రిటన్‌లకు పోయి, ఆ దేశాలతో ఆయుధాలను గురించి, మైత్రీఅనుబంధాన్ని గురించి గట్టిబిస్వంచాలు కుదుర్చుకోవాలంటూ శ్రీమాన్ సి. రాజగోపాలాచారి నిన్న సాయంత్రం తిలక్ ఘాట్‌లో మాట్లాడుతూ ఒక సలహా ఇచ్చారు.

దేశం ఎదుర్కొంటున్న క్లిష్టపరిస్థితినిగూర్చి మాట్లాడుతూ, చైనా త్వరలోనే భారతదేశంమీద యుద్ధాన్ని ప్రకటిస్తుందని తన అభిప్రాయంగా శ్రీమాన్ రాజాజీ పేర్కొన్నారు. ఈ విషయంలోగూడా చైనాయే మనకంటేముందు తనపని చేసి, అందువల్లకల్గే లాభాన్ని పొందుతుంది అన్నారు.

పూర్వం గూడా మనం చైనాకే యుద్ధంలో అన్ని విసులుబాట్లను వదిలిపెడుతూ వచ్చాము. ఎక్కడ యుద్ధం చెయ్యాలి, ఎక్కడ అక్కర్లేదు అనే విషయాన్ని గూడా చైనానే తేల్చుకోనిచ్చి మనం ఇరుకునపడుతూ వచ్చాము. అందువల్ల ఈ క్లిష్ట పరిస్థితిలో, అలస్యానికి తావులేకుండా, బ్రిటన్, అమెరికా మొదలైన అగ్రరాజ్యాలనుండి వెంటనే సహాయాన్ని పొందడానికి ప్రయత్నం చెయ్యాలి అని గూడా శ్రీమాన్ రాజాజీ చెప్పారు.

పాకిస్తాన్‌తో తగాదాలు తీర్చుకునేందుకు ప్రధానమంత్రి పాకిస్తాన్‌కు పోవాలని, వారితో ఏదో విధంగా ఒప్పందం కుదుర్చుకోవాలని, అట్లా చేసిన భారతదేశం గౌరవ ప్రతిష్టలకు భంగం రాదని ఆయన అన్నారు.

అంతకుముందు స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ ఎన్.జి. రంగా మాట్లాడుతూదురాక్రమణ చేయడం విషయంలో చైనాకు రష్యా ఏమాత్రం తీసిపోదని, ఇరుగుపొరుగు రాజ్యాలను కాజేయడంలో చైనా ఇప్పుడు రష్యాతో పోటీమాత్రమే పడుతున్నదని అన్నారు.

శ్రీమాన్ రాజాజీ, శ్రీ ఎన్. జి. రంగా వెల్లడించిన ఈ అభిప్రాయంతో ఏకీభవించారు. అంతేగాక, పాశ్చాత్య రాజ్యాలతో భారతదేశం చేరినంత మాత్రం చేత రష్యాతో విరోధం ఈ దలసివలవదని రాదు అని శ్రీమాన్ రాజాజీ అన్నారు. ఈ సందర్భంలో ఆయన క్యూబా ఉదంతాన్ని ఉదాహరించి, అక్కడ అమెరికా రష్యాలు రెండూ సంయమనంతో వ్యవహరించాయని చెప్పారు.

భారతదేశం పాశ్చాత్య రాజ్యాలతో చేరితే, రష్యా, చైనాలు దూసికుడిగాలి, భారత దేశాన్ని [illegible]

ప్రస్తుతం జరగవలసిన పని ఏమిటో వివరిస్తూ శ్రీమాన్ రాజాజీ ఇట్లా అన్నారు: "ఇప్పుడు మనం పాశ్చాత్యరాజ్యాలతో ఒప్పందం చేసుకోవాలి. అదే మనకు పెద్ద ఆయుధం. అమెరికా అంటూ ఒకటి వున్నందువల్లనే చైనా, హాంకాంగ్‌మీదగాని, తైవాన్‌మీదగాని పడటంలేదు. అందువల్ల మనం పాశ్చాత్య రాజ్యాల దగ్గరనుంచి చిల్లర ఆయుధాలు పుచ్చుకుంటే సరిపోదు. వారితో గాఢమైన స్నేహానుబంధాన్ని ఏర్పాటు చేసుకోవాలి. వారి హృదయాలను మనం జయించాలి."

ఈ బహిరంగసభకు శ్రీ ఎం. రత్నస్వామి అధ్యక్షత వహించారు. తమ స్వతంత్ర పార్టీ ప్రభుత్వాన్ని బలపరుస్తుందిగాని, గ్రుడ్డిగా, విమర్శించకుండామాత్రం సమర్థించదని ఆయన అన్నారు.

శ్రీ ఎన్. జి. రంగా మాట్లాడుతూ, ఈ 20 వ శతాబ్దం రెండవ అర్ధంలో కమ్యూనిస్టులు ఒక్కొక్క సామ్రాజ్యభాగాలు కాగల్గుతున్నారని, అమెరికాకు భయపడి బర్మా, తాయ్‌లాండు, ఇండో-చైనాల మీద పడలేని చైనా, భారతదేశాన్ని భక్షించడానికి తెగబడిందని, తైవాన్‌ను, హాంకాంగ్‌ను రక్షించేటటువంటి "ఆదిశేషులు" మనకు లేకపోవడమే ఇందుకు కారణమని అన్నారు.

శ్రీ ఎన్. ఎస్. మారిసామి వందన సమర్పణంతో సభ ముగిసింది.

పి రామమూర్తి అరెస్ట్

మద్రాసు, డిశం 18: ఇవ్వాళ్ల ఉదయం మద్రాసు పోలీసులు రష్యన్ కమ్యూనిస్టు నాయకుడు శ్రీ పి. రామ్మూర్తిని అరెస్టు చేశారు.

బెంగుళూరు మెయిలులో ఆదుపసెంట్రల్ స్టేషన్‌లో దిగగానే ఈఅరెస్టు జరిగింది.

రష్యా చరిత్రకారులు వి. ఆర్. కోపిల్యోవ్, జి. ఎల్. దిన్‌స్టీడ్‌లు ఈనెల 12 వ తేదీన హైదరాబాదులోని రాష్ట్రీ చారిత్రక పత్రాల భాండాగారాన్ని సందర్శించారు.

భారత ద్వితీయ రాజధాని

బెంగుళూరును చెయ్యాలని బెంగాల్ మంత్రి శ్రీ ఠాకూర్

(స్వకీయ విలేఖరి)

బెంగుళూరు, డిశంబరు 16: చైనా దురాక్రమణ, తత్ఫలితంగా ప్రస్తుతం దేశంలో ఏర్పడిన అవాంతర పరిస్థితుల దృష్ట్యా బెంగుళూరును భారత్ దక్షిణాది రాజధానిగా చేయడం ముఖ్యమని పశ్చిమ బెంగాల్ హరిజన సంక్షేమశాఖామంత్రి శ్రీ పి. ఆర్. ఠాకూర్ నేడిక్కడ సూచించారు. ఇందుకు భారత ప్రభుత్వం అంగీకరించేట్లు చూసేందుకు రాష్ట్రపతి డా. రాధాకృష్ణన్ తమ నుయ్యిద్భావాన్ని వినియోగిస్తారని ఆశిస్తున్నానని శ్రీ ఠాకూర్ అన్నారు.

రాజధాని నగరానికి అవసరమైన వాతావరణం, ఎసతులు బెంగుళూరులో వున్నవని, బెంగుళూరు కేంద్రంగా వుంటుందని చెబుతూ, భావసమైక్యత జాతీయసమైక్యతలను పూర్తిగా పెంపొందించేందుకు మాత్రమే గాకుండా రక్షణదృష్ట్యాకూడా దక్షిణ భారత్‌లో ఎక్కువగా పరిశ్రమలు నెలకొల్పబడానికూడా శ్రీ ఠాకూర్ సూచించారు.

హీరాకుడ్ డాం కంట్రోల్ బోర్డు

అధ్యక్షుడుగా డా॥ ఖోస్లా నియామకం

(స్వకీయ విలేఖరి)

భువనేశ్వర్, డిసెంబర్ 17: హీరాకుడ్ డాం కంట్రోలుబోర్డు అధ్యక్షుడు ఎవరని వారి డా. ఎ. ఎన్. ఖోస్లా శ్రీతం వారం స్వీకరించారు. డా. ఖోస్లా ప్రముఖ ఇంజనీరు అయినందున, ఇంతవరకు అధ్యక్షులుగా ఉంటున్న బరిన్సా ముఖ్యమంత్రి శ్రీ బిజూ పట్నాయక్ దేశరక్షణ కృషిలో నిమగ్నమై ఉన్నందున డా. ఖోస్లాను హీరాకుడ్ డాం కంట్రోలు బోర్డు అధ్యక్షులుగా నియమించడమైనది.

సిఫాలో ముఖాముఖి పోరాటం చైనీయులు తప్పించిన వైనం

పర్వత, అరణ్యయుద్ధ తంత్రంలో భారత సైన్యానికి శిక్షణ ఆవశ్యకత

తేజ్‌పూర్, డిసెంబర్ 17:

సరిహద్దు పోరాటాన్ని జాగ్రత్తగా పరిశీలిస్తే చైనీయులు మన జవాన్లతో ఎదటపడి పోరాడటానికి ఎంతసేపూ తప్పించుకున్నట్లు ద్యోతకమవుతుంది. ఎందుచేతనంటే భారతజవాను, చైనాజవానుకంటె అన్నివిధాలా ఉత్తమసైనికుడని వారికి బాగా తెలుసు.

సిఫాలో యింతవరకు జరిగిన మొత్తం పోరాటంలో ఎక్కడో రెండు మూడు చోట్ల కేవలం సంఖ్యాబలంతో భారత స్థావరాలను చుట్టుముట్టిన సంఘటనలు తప్పిస్తే భారత బలాలను తప్పుకొని పక్కనాటుగా పోవటం ద్వారా ఎప్పుడూ వెనకాలనే ఉండి పోరాడటానికి చైనీయులు మొగ్గినట్లు కనిపిస్తుంది. సీలా కనుమలాంటి కొన్ని కొన్ని ప్రదేశాల్లో భారత బలం ఎక్కువగా కేంద్రీకరించబడటం, వారిని సులభంగా తప్పుకొని పక్కనాటుగా వెళ్ళి దెబ్బ తీయటానికి చైనాసేనలకు వీలు చిక్కింది. కొంత సమప్రదేశానికి వచ్చేసరికి చైనీయుల ఈ పక్కనేటుఎత్తు ఫలించలేదు.

భారత సైన్యానికి యిచ్చే శిక్షణను పూర్తిగా మార్చటం యిప్పుడు అవసరమని పలువురు భావిస్తున్నారు. భారతదేశానికి భౌగోళిక పరిస్థితులకు అనుగుణంగా ఈ శిక్షణ విధానం వ్యవస్థీకరించబడాలి.

కొంతమంది సైనికులను ప్రత్యేక శిక్షణ యివ్వాలని భారతప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది. ఈ విధంగా తయారు చేయబడిన సైన్యాన్ని, సరిహద్దుల్లో ఎలాంటి సవాలునైనా ఎదుర్కొనటానికి సిద్ధంగా నిలిపి ఉంచుతారు.

ఈ విషయంలో కొరియా, వియత్నాం లాంటిచోట్ల చైనీయులు అనుసరించినయుద్ధ తంత్రాన్ని క్షుణ్ణంగా గ్రహించిన సైనికనిపుణులను భారతప్రభుత్వం సంప్రదిస్తున్నది. భారత సైన్యానికి యికమీదట యిచ్చే శిక్షణ కార్యక్రమంలో అలాంటి యుద్ధ తంత్రాలను గూడా చేర్చాలని ప్రభుత్వ ఆశయం. పర్వత యుద్ధ వ్యూహాల్లోగూడా భారత సైన్యానికి శిక్షణ యిస్తించాలని కొందరు పరిశీలకులు సూచిస్తున్నారు. ఇటీవలి పోరాటంలో దాదాపు సముద్ర మట్టపు ప్రదేశాల్లో ఉన్న జవాన్లను అమాంతం ఒక్కసారి సిఫా అరణ్య ప్రాంతానికి తరలించటం జరిగింది. అరణ్యాల్లో పోరాటంలో వారికి అట్టే అనుభవంలేదు. ఇలా పరిస్థితి ఉదా ఉందనా అవతల చైనీయులు, లేదు దురాక్రమణను ఎంతో కాలంగా సన్నాహాలు సాగిస్తూ, కొరియా, వియత్నాం, మంచూరియా లాంటి చోట్ల కొండల్లోను, అరణ్యాల్లోను పోరాడటంలో రాటదేలిన బోలెడంత సైన్యాన్ని యీ సరిహద్దు పోరాటంలో తెచ్చిపెట్టారు. పర్వత వాతావరణానికి వారు బాగా అలవాటుపడ్డారు.

చైనా సైన్యం సాధించిన యీ విజయం చూచి భారతప్రభుత్వం అనవసరంగా తన సన్నియాన్ని మార్చుకోరాదనీ దాడిచేసినవారికి తొలి విజయం దక్కటం చరిత్రలో అనాదిగా వస్తున్నదేనని పరిశీలకులు సూచిస్తున్నారు. యుద్ధం అక్కడ ఆగిపోదు. మన భూభాగాన్ని ప్రతి అంగుళమూ తిరిగి వశపరచుకుంటామన్న ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ చేసిన ప్రకటన యిక్కడ గమనార్హం. చైనీయులు గనుక వెనుదిరిగి పోతే వారిని గెంటివేస్తామని దేశంయావత్తూ తీసుకున్న నిర్ణయాన్ని ఈ ప్రకటన ప్రతిబింబిస్తున్నది. ప్రభుత్వం యిప్పుడు తీసుకోదలచిన చర్యలు క్రమపంథాలోనే ఉన్నాయి.

ఇక్కడి భారత సైనికోద్యోగులు సైనిక వ్యతయాలపైన యుద్ధతంత్రంపైన మావో రచించిన గ్రంథాలను ఉపయోగిస్తున్నారు. కొరియాలో చైనీయులు జన్నిన ఎత్తుగడలను గూడా నీరు పరిశీలిస్తున్నారు.

దేశవాళీ ఓషధుల పరిశోధన

సమన్వయ కార్యక్రమం క్రింద ప్రోత్సాహం

న్యూఢిల్లీ, డిశంబరు 17: దేశవాళీ ఓషధులను గూర్చిన పరిశోధనకు ఇప్పుడు అమలుజరుపబడుతున్న సమన్వయ కార్యక్రమం క్రింద ప్రోత్సాహం లభిస్తుందని కేంద్ర ఆరోగ్యమంత్రి డా॥ సుశీలానయ్యర్ నేడు వెల్లడి చేశారు.

భారత వైద్యపరిశోధక సంస్థ తాలూకు సంఘాల సమావేశంలో మాట్లాడుతూ డా॥ నయ్యార్ ఇంకా ఇట్లా అన్నారు: కొన్ని కేంద్రాలలో ఈ ఓషధుల ఉపయోగాన్ని ముందు తెలుసుకొని, ఆ తర్వాత ఆ ఓషధులలోని రసాయన ధాతువులను గురించి మందుగా వాటి ప్రయోజనాన్ని గురించి పరిశోధన జరుగుతుంది. ఇందు నిమిత్తం ప్రత్యేక పరిశోధక విభాగాలు నెలకొల్పబడతాయి. ఈ పరిశోధనలలో ఆయుర్వేద పరిశోధక పరిషత్తువారుగూడా పాల్గొంటారు."

ఈ సందర్భంలో డా. నయ్యార్ ఆంధ్రప్రదేశ్‌లో పోలియో వ్యాధిపై శాంపిల్‌కాలు బాగా పనిచేశాయని, ఈ వ్యాధి లక్షణాలు కన్పిస్తున్న హైదరాబాదు, సికింద్రాబాదుల్లో ఇప్పుడు అది కన్పించడంలేదనిగూడా చెప్పారు. హైదరాబాదులో ఆయుర్వేద పరిశోధక సంస్థ పునర్వ్యవస్థీకరణం పూర్తి అయిందని డా. నయ్యార్ చెప్పారు.

ఉప్పుడుపిండ్యం ఉత్పత్తికి ఈ కొత్త పద్ధతి కనిపెట్టబడింది. ఈ పద్ధతిప్రకారం దిగుబడి ఎక్కువగా కన్పించినందువల్ల రైతులు మిల్లులవారు ఇందులో ఉత్సాహం చూపిస్తున్నారని డా. నయ్యార్ తెలియజేశారు.

భాక్రాడాం కుడిగట్టున విద్యుత్ కర్మాగారం

ఒప్పందం కుదుర్చుకోడానికి త్వరలో రష్యన్ ఇంజనీర్లు

పాటియాలా, డిశంబరు 17: భాక్రాడాం కుడిగట్టున నెలకొల్పే విద్యుత్‌కర్మాగారాన్ని నిర్మించేందుకు ఒప్పందం కుదుర్చుకునేందుకై రష్యన్ ఇంజనీర్ల రెండవ బృందం ఈ నెలాఖరుకు భారతదేశానికి వస్తుంది.

ఈ విద్యుత్ కర్మాగారం ఆగ్నేయ ఆసియాలోకెల్ల పెద్దగావుంటుంది. రష్యన్ ఇంజనీర్ల బృందం భాక్రాడాం ప్రాజెక్టు అధికారులతో ఒప్పందం కుదుర్చుకోడానికి వస్తున్నారు.

ప్రస్తుతం నంగల్‌ను సందర్శిస్తున్న రష్యన్ ఇంజనీర్ల మొదటిజట్టు నాయకుడు శ్రీ ఎ. ఎ. కార్లెన్ పైవిషయాన్ని వెల్లడించారు. విద్యుత్ కర్మాగారం సమీపాన్ని నివేదికను తమ బృందం సమర్పించినదని, దానిని భారత ఇంజనీర్లు స్థూలంగా అంగీకరించారని, ఈ విద్యుత్ కర్మాగారం ప్రాజెక్టు 600 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తిచేసేందుకు ఉద్దేశించబడినదని ఆయన అన్నారు.

సెనెగాల్‌లో డియా ప్రభుత్వ పతనం

అధ్యక్షునికి, ప్రధానికి తగాదా: అధికారం అధ్యక్షునికైవసం

డాకర్, డిశంబరు 18: మాజీ మంత్రి జస్టిస్ డౌడౌ తియామ్‌ను భద్రతాసేనలపై అధిపత్యంకల తాత్కాలిక అంతరంగికశాఖామంత్రిగా నియమిస్తూ నిన్నసాయంత్రం సెనెగాల్ రిపబ్లిక్ అధ్యక్షుడు లియోపాల్డ్ సెదార్ సెనఘోర్ ఒక డిక్రీని జారీ చేశారు.

నిన్న ఇచ్చట జాతీయశాసనసభ సభ్యులు ప్రత్యేక సమావేశాన్ని జరిపి ప్రధాని మామడాన్ డియా ప్రభుత్వాన్ని త్రోసిపుచ్చారు. అభిశంసన తీర్మానంపై వోటింగ్ జరుపగా 48 మంది అనుకూలంగా వోటుచేశారు. వారిలో వోటింగ్‌లో పాల్గొనటానికి వీలుగా తమపదవులకు రాజీనామా ఇచ్చిన 7 గురు మంత్రులుఉన్నారు. వారిలో శ్రీ తియామ్ ఒకరు.

ప్రారంభంలో ప్రధానితాలూకు పోలీసులు, సేనలు జాతీయ శాసనసభభవనంలోకి ప్రవేశించి సభ్యులను బైటికి వెళ్ళగొట్టారు. కొంతమందిని అరెస్టుకూడా చేశారు.

అభిశంసన తీర్మానంపై వోటింగ్ జరిగాక సభ్యులు రాజ్యాంగ సవరణపై రిఫరెండం ఏర్పాటుచేయాలనే తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. రిఫరెండంజరిగేదాక అధ్యక్షుని నాయకత్వంలో ప్రభుత్వం నడపాలని వారే మంత్రులను ఎన్నికచేయాలని కూడా ఈ తీర్మానం కోరింది. దీనిపై ఇంకా వోటింగు జరగలేదు.

డియా ప్రభుత్వం పతనంకావటంతో దేశంలో ప్రవేశపెట్టబడిన అత్యవసరపరిస్థితి, ప్రధాని ఉత్తర్వులపై విధించిన అధికార సెన్సార్‌షిప్ తొలగించబడ్డాయి.

మాజీ ఫ్రెంచివలస సెనెగాల్ రిపబ్లిక్‌కు ఆగస్టు 1960 లో స్వాతంత్ర్యం లభించింది. సెనగాల్‌ను 15 మంది సభ్యుల మంత్రిమండలి ప్రజలచే ఎన్నుకోబడిన 60 మంది సభ్యుల శాసనసభ పరిపాలిస్తున్నది,

అధ్యక్షునికి, ప్రధానికి రాజకీయ, మతవిషయాలలో తీవ్రభేదాభిప్రాయాలు వచ్చినట్లు ఇటీవల వుకార్లు చెలరేగాయి: కాని ప్రభుత్వపక్షమైన సెనెగాల్ ప్రోగెసెస్‌యూనియన్‌పార్టీ అధికారపూర్వకంగా వాటిని ఖండించింది.

సెనగాల్ రేడియోలో నిన్నరాత్రి అభ్యర్థిని ప్రసంగం ప్రసారమవుతున్నప్పుడు ప్రధాని శ్రీ డియాను సమర్థించే సైనికులు ప్రసారానికి అంతరాయం కల్గించారు. ప్రధాని ప్రకటన చేస్తున్నారని పురోగొంతుక వినిపించింది. తర్వాత శ్రీ డియా ప్రసంగం వినిపించింది. మధ్యలో హఠాత్తుగా ప్రసారం ఆగిపోయింది.

ఆతర్వాత సెనెగాల్ రేడియోనుండి మరే ప్రసారాలు చేయబడలేదు.

జనవరి నెలలోగా 3½ కోట్ల రక్షణనిధి సేకరణ

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ నిర్ణయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, డిసెంబర్ 17:

జాతీయ రక్షణనిధికి నిర్ణయించుకున్న ప్రకారము రు 3½ కోట్లు వసూలుచేసేనిమిత్తము డిసెంబరు 26 నుండి జనవరి 26 వరకు 'జాతీయ రక్షణనిధి వసూలుమాసము' జరపాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గము ఇవాళ ఉదయం గాంధీ భవన్‌లో శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య అధ్యక్షతను సమావేశమై నిశ్చయించారు.

కాంగ్రెసువాదులు మద్యనిషేధము గూర్చి పత్రికలలో, సభలలో హీరంగ చర్చకు దిగకూడదనికూడా తీర్మానించారు.

ఆంధ్రప్రదేశ్‌లో రక్షణ కృషికిగాను ప్రభుత్వము వివిధస్థాయిలలో రక్షణ సంఘాలను ఏర్పాటు చేసినందున కాంగ్రెసువారు వేరేసంఘాలు ఏర్పాటు చేయవలసిన అవసరము లేదని, ప్రభుత్వము ఏర్పాటుచేసిన సంఘాలతో సహకరించి పనిచేయాలని కార్యవర్గము కాంగ్రెసువాదులను కోరింది.

ప్రదేశ్ కాంగ్రెసు అనుజ్ఞలేకుండా సంఘాలను ఏర్పాటుచేసివుంటే వానిని వెంటనే రద్దుచేసి రక్షణ సంఘాలతో హృదయపూర్వకముగా సహకరించాలని కోరారు.

ప్రభుత్వమువారు నిర్వహించే శిక్షణ తరగతులలో చేరుటకు ప్రోత్సహించే నిమిత్తము కాంగ్రెసువారికి మూడునాలుగు రోజులపాటు రాజకీయ తరగతులను నిర్వహించాలని కార్యవర్గము తీర్మానించింది.

జాన్‌సన్ లోగో

రాయబారి గాల్‌బ్రెత్‌గూడా పాల్గొనవచ్చు

వాషింగ్టన్, డిసెంబర్ 17: బుధవారం, గురువారంనాడు అమెరికా అధ్యక్షుడు శ్రీ కెనెడీ బ్రిటిష్‌ప్రధాని శ్రీ హెరాల్డ్ మాక్మిలన్ బహామాస్‌లో జరిపే చర్చల్లో భారత-చైనాసరిహద్దు సంఘర్షణకు ప్రముఖస్థానం వుంటుందని నేడు అధికారులు వెల్లడిచేశారు.

బహామాస్ సమావేశంలో పాల్గొనే కెనెడి బృందంలో భారత్‌లోని అమెరికా రాయబారి, శ్రీ జె. కెన్నెత్ గాల్‌బ్రెయిత్‌గూడా ఉంటారని వెల్లడిచేయబడింది.

శ్రీ గాల్‌బ్రెయిత్ నేడు అధ్యక్షుని ఆంతరంగికంగా కలుసుకుని మంతనాలు జరిపారు.

ప్రస్తుత అత్యవసరపరిస్థితి ఉన్నంతకాలం తాము న్యూఢిల్లీలోని రాయబారి పదవిని విడదీపెట్టమని శ్రీ గాల్‌బ్రెయిత్ పత్రికా ప్రతినిధులకు వెల్లడిచేశారు. హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో ఆర్థికశాస్త్ర ప్రొఫెసర్‌గా ఉన్న వీరు ప్రస్తుతం సెలవులో ఉన్నారు. తమ సెలవు వచ్చే ఏప్రిల్‌నాటికి పూర్తవుతుందని వారు తెల్పారు.

బహామాస్ చర్చల అనంతరం తాము వాషింగ్టన్‌కు తిరిగివస్తామని శుక్రవారం రాత్రి న్యూఢిల్లీకి బయల్దేరివెళ్తామని వారు చెప్పారు.

భారత అత్యవసరపరిస్థితి, కాశ్మీరు సమస్య తత్సంబంధ విషయాలపై పాకిస్తాన్, భారతదేశాలు జరుపబడ్డ సంప్రతింపులు గురించి సమాలోచనలు చేయటానికి వారు వాషింగ్టన్‌కు వచ్చియున్నారు.

బహామాస్ చర్చల్లో పాల్గొనేవారిలో శ్రీ ఎవరెల్ హారిమన్, శ్రీ ఫిలిప్స్ టాల్బట్ మున్నగు భారత వ్యవహారాలకు సంబంధించిన సిద్ధాంతాలను రూపొందించే అమెరికా దేశీయాంగశాఖ ఉన్నతాధికారులు ఉంటారు.

శ్రీ మాక్మిలన్ ఆశాభావం

బ్రిటిష్ ప్రధాని శ్రీ మాక్మిలన్ నేడు లండన్‌నుండి బహామాస్‌కు బయల్దేరి వెళ్ళారు. విమానాశ్రయంలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ వారు నేడు ఆసియాలో ప్రమాద సంఘటనలు జరిగాయని భారతదేశం పట్ల చైనాపై ఖరి, రష్యాలో చైనా అభిప్రాయ భేదాలు కొత్త సమస్యలను తెచ్చి పెట్టాయని వాటిని తాము ఫ్రాన్సు అధ్యక్షుడు, జనరల్ డిగాల్‌తో చర్చించామని వాటిని వివరంగా శ్రీ కెనెడితో చర్చించగోరుతున్నామని తెల్పారు.

శాంతిమారే బిస్కట్లే

కేకర్ క్రీమ్, ఫ్రూట్ క్రీమ్, లెమన్ క్రీమ్, గ్లూకోస్, వస్టార్ క్రీమ్, బటర్, రెంగో, జింజర్ నట్, డైస్, బోనాబిట్ క్రంచ్

రుచికరం మరియు పుష్టికరం

SRB/SB/TU/05

డిస్ట్రిబ్యూటర్లు: శ్రీపాద నరసింహం బ్రదర్స్, కాకినాడ; గుప్త & కో., ఆకివీడు.

ఇంక్ అనకండి...

క్వింక్

అని అడగండి!

క్వింక్ ఒక్కటే పార్కర్-X ను గరిష్టమైన పేరు-పేరైన నైజ తత్రపరచు, కాపాడుతుంది.

తయారీదారులు తయారు చేయువారు:

చెల్‌పార్క్ కంపెనీ లిమిటెడ్

గిండి, మద్రాసు 32

ఇది, త్రవంలో ఎక్కువగా కోరబడే పెన్నింక్ నిర్మాత

ది పార్కర్ పెన్ కంపెనీ లిమిటెడ్

వార్తా పత్రికల ఏజెంట్లు కావలెను

ఆంధ్రప్రదేశ్‌లోని ఈ క్రింది ప్రదేశాలలో "ప్రజామత" వారపత్రికను విక్రయించుటకు ఏజెంట్లు కావాలి. అవసరమైన డిపాజిట్‌ను, ప్రతి నెల సక్రమంగా బిల్లులను చెల్లించగలవారు వ్రాయండి.

కర్నూలు జిల్లా:- కోసగి, బంగనపల్లి, చాగలమర్రి, నార్నూర్

అనంతపురం జిల్లా:- అమరాపురం, ఉరవకొండ

గుంటూరు జిల్లా:- చిన్నపాలెం, చెరుకుపల్లి, కోడంగల్, వినుకొండ, పలనాడు

మహబూబ్‌నగర్ జిల్లా:- అచ్చంపేట, గద్వాల్

కృష్ణా జిల్లా:- బాపిలపాడు, చింతపల్లి, గుర్లపల్లేరు

అదిలాబాద్ జిల్లా:- అదిలాబాద్, ఆసిఫాబాద్, బోథ్, సిరూర్, ఉట్నూర్

వివరాలకు: డెవలప్‌మెంట్ శాఖ,

"ప్రజామత" (తెలుగు)

బెంగుళూరు-4.

మన మాతృ దేశ రక్షణకు 1972 దేశరక్షణ బాండ్లను విరివిగా కొనండి

వీటికి సాలీనా 4¼% వడ్డీ లభిస్తుంది. ఈ వడ్డీని ప్రతి ఆరు నెలలకీ చెల్లిస్తారు.

రూ. 100 గుణిజాలలో ఇవి లభిస్తాయి.

వీటికి 1972 నవంబరు 10 వ తేదీన జారీచేసిన ధరను తిరిగి చెల్లిస్తారు.

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కార్యాలయాలు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖలు, వాటి సబ్సిడియరీ శాఖలలో ఈ బాండ్లను కొనడానికి దరఖాస్తులను స్వీకరిస్తారు.

DA 62/620

భారత ప్రభుత్వము

4¼%-1972 దేశరక్షణ బాండ్లు

ఎయిర్ కూల్డ్ డీసెల్ ఇంజన్ ఇప్పుడు ఇండియాలో తయారు చేయబడుతున్నది

4-16.4 బిహెచ్‌పి

హాకర్ సిడ్లీ ఇండస్ట్రీస్ లిమిటెడ్, ఇంగ్లండు వారి పర్యవేక్షణలో పొందిన లైసెన్సులో

పెట్టెర్ డిజైన్

ఇండియన్ నేషనల్ డీసెల్ ఇంజన్ కం. లి.,

పి-61 బి. సర్క్యులర్ గార్డెన్ రీచ్ రోడ్, కలకత్తా-43.

ప్రాంతీయ డీలర్లు: మెసర్స్ ప్రీమియర్ ఏజన్సీస్, 'దుర్గాభవన్' 141, [illegible] రోడ్, సికింద్రాబాద్-[illegible] (ఇండియా).

గంటల పంచాంగం

శ్రీ శుభకృతు సం॥ మార్గశిర మా॥ అష్టమి 1962 సం॥ డిసెంబరు 19 బుధవారం మా॥ అష్టమి సా. 5-27; ఉ. పూర్వభాద్రపద సా. 5-55; వర్జ్యం రా. 3-21 ల 5-9 కు.

మా॥ నవమి డిసెంబరు 20 గురువారం గు॥ నవమి రా. 8-1; పూర్వ రా. 8-55; వర్జ్యం తె. 5-52 ల.

ఆంధ్రపత్రిక

ఒకరోజుని యొసరించిన పరపర త్యుపియము తన మనంబున తగు దా రొరులకు రవి పేయుటనికి పరాయణము పరమధర్మపథముల కెల్లన్. (మహాభారతము)

శ్రీ శుభకృతు నం॥ మార్గశిర మా॥ అష్టమి బుధవారం

బియ్యం ధరలు: ప్రభుత్వ నిర్ణయం

రాష్ట్రంలో బియ్యం నేకరణ ధరను నిర్ణయిస్తూ కేంద్రప్రభుత్వం జారీచేసిన ఉత్తరువు అటు రైతులకుగాని ఇటు వ్యాపారులకుగాని సంతృప్తి కలిగించక పోవడంలో ఆశ్చర్యం లేదు. మూడేళ్ళనాటి ధరలనే ఇప్పటికీ అమలు జరపదలచడంవల్ల ఈ మూడేళ్ళుగా రైతులకు పెరిగిన వ్యవసాయపు ఖర్చులను, జీవన వ్యయాన్ని, పన్నులభారాన్ని ప్రభుత్వం పరిగణించక తమకు అన్యాయం చేస్తున్నదని రైతులు భావించవచ్చు. ఏడునిముదిర కాలపు బియ్యం, ఆరేడుర కాలపు బియ్యం వున్నందున, వాటి ధరలలోకూడా వ్యత్యాసం వున్నందున, ఇప్పుడు ప్రభుత్వం ఖరారుగా ముతక-సన్నం అనే రెండుర కాలకుమాత్రమే నేకరణ ధరలు నిర్ణయించి వున్నందున ఇతర బియ్యానికి ఎంతధరనేది వారవర్గాలకు స్పష్టంగా లేదు. ఇక ధాన్యం అమ్మి చిక్కులకు కీలోగ్రాము కొత్త తూకములు అమలులోకి వచ్చినందున ఎన్నిపౌనుల ధాన్యానేదికూడా కొన్నిచోట్ల రైతులకు, మిల్లర్లకు మధ్య అభిప్రాయభేదాన్ని తెచ్చిపెట్టింది. ముత్తంమీద ప్రభుత్వ ప్రకటనవల్ల ధాన్యం మార్కెట్‌లో కొంత తికమక, వాదోపవాదాలు హెచ్చినవేకాని సాఫీ వ్యాపారానికి అనువైన వాతావరణం ఏర్పడలేదు.

కేంద్ర ప్రభుత్వ ప్రకటనలో అభ్యంతరకరమైన సంగతి మరొకటికూడా వుంది. అది ధాన్యం కొనుగోలుకు అనుసరించేపద్ధతికి సంబంధించినది. "ధాన్యం ధరలు ఏ ప్రాంతంలో నైనా తగ్గుతున్న సూచనలు కన్పించిన పక్షంలో ఆ ప్రాంతంలోని మిల్లర్లు బియ్యం నేకరణ ధరలకు అనుగుణంగా ధాన్యాన్ని కొనుగోలు చేయవలసిందని రాష్ట్ర ప్రభుత్వాలు కోరాలి" అని కేంద్రం ఆదేశిస్తున్నది. ఈ ఆదేశం కొంత అసహజంగా వుంది. ఎందుచేతనంటే దేశంలో ఏర్పడిన అత్యవసర పరిస్థితిని తట్టుకొనడానికిగాను ప్రభుత్వం రకరకాలుగా రక్షణ ఏర్పాట్లు చేస్తున్నది. అందులో ఆహార ధాన్యాలు తగినంతగా నిల్వచేయడమనేది ఒక భాగంగా వుంది. తనకు ఎంతగా ఆహార ధాన్యాలు కావాలో ప్రభుత్వానికి స్థూలంగా తెలుసు. మార్కెట్‌లో లభ్యం కాగల సరుకుకు సంబంధించిన అంచనాలు కూడా ప్రభుత్వం దగ్గర వున్నాయి. అలాంటప్పుడు అవసరమైన మేరకు సకాలంలోనే అందుబాటులో వున్న ధాన్యా[illegible]

[illegible] ప్రభుత్వం [illegible] కొనుగోలు చేసి [illegible] రంకొద్ది ధాన్యాన్ని మార్కెట్‌లోకి తెచ్చినప్పుడు ధర తగ్గడమనేది సహజం. అందువల్ల తక్షణమే ధాన్యం అమ్ముకొనవలసిన స్థితిలోవుండే రైతులు నష్టపడడంకూడా కద్దు. అలా రైతులలో కొందరు నష్టపడి మార్కెట్ దిగజారే స్థితి ఏర్పడిన తర్వాత ప్రభుత్వం కొనుగోలు చేయడానికి ముందుకు వచ్చినా లాభించేది ఎవరికి? అందుకనుండే రైతులు పొందే నష్టాన్ని ఇందువల్ల తీర్చగలరా? కనుక ధాన్యంధర తగ్గుముఖం పట్టే వర్షకు వేచివుండక మార్కెట్‌కు పుష్కలంగా ధాన్యం వచ్చే సమయంలోనే ప్రభుత్వంకూడా మార్కెట్ ధరలకు ధాన్యం సేకరించడంవల్ల మార్కెట్ స్థిరంగా వుంటుంది. రైతులకు నష్టం వుండదు. ధాన్యం ధరలు తగ్గుముఖం పట్టినతర్వాత మార్కెట్‌లో ప్రవేశించినప్పుడువచ్చే చిక్కులు, వ్యాపారనష్టాలు వగైరాలు ప్రభుత్వానికి వుండవు; మిల్లర్లకు ప్రభుత్వం లాభం చేస్తున్నదనే మాటకూడా రాదు.

నేపాల్

పంచాయతీరాజ్ పేరిట నేపాల్‌రాజు మహేంద్ర మొన్న అమలుజరిపిన నూతన రాజ్యాంగ వ్యవస్థ, పరిపాలనాధికారం తిరిగి స్వాయత్తం చేసుకోవాలని తహతహ పడుతున్న ప్రజలకు కన్నీటి తుడుపువంటిది. 1951 లో అమలులోకి వచ్చిన సంపూర్ణ ప్రజాస్వామ్యరాజ్యాంగాన్ని రెండేళ్ళ క్రితం రద్దుచేసి పరిపాలనాధికారం యావత్తు రాజు స్వాధీనం చేసుకుని ఈ రెండేళ్ళనుంచీ ప్రత్యేక ఏర్పాట్ల కోసం చేసిన చట్టాన్ననుసరించి పరిపాలిస్తున్నారు. ఈ రెండేళ్ళుగా దేశంలో తన పరిపాలన పట్ల చెలరేగుతున్న ప్రజాందోళనను రాజు గుర్తించక తప్పలేదు; తత్ఫలితమే పరిమిత అధికారాలతో నైనా ఈ రాజ్యాంగాన్ని అమలు జరపడం.

ఇది పాకిస్తానులో వలెనే అంచెలవారీ పంచాయతీ వ్యవస్థ దేశంలో కెల్లా ఉన్నతమైన జాతీయ పంచాయతీసమితి (పార్లమెంటు) ప్రజలచే పరోక్షంగా మాండలిక సంఘాలనుండి తదితర సంస్థలనుండి ఎన్నుకోబడే సభ్యులతో ఏర్పాటవుతుంది. ఇందులో 109 మంది ఎన్నికైన సభ్యులుగాక 15 మందిని రాజు నామినేట్ చేస్తారుమంత్రిమండలి అధ్యక్ష ఉపాధ్యక్షులను కూడా ఆయనే నియమిస్తారు. రాజు సర్వం సహాధికారి. కార్యనిర్వహణాధికారం యావత్తు రాజు అధీనమైఉంటుంది; ఈ జాతీయ పంచాయతీసమితి దాదాపు ఒక సలహా మండలి వంటిదేకాని అంతకుమించి ఏ మీ కాదు; ఈ సమితి చేసే శాసనాలు వగైరా రాజుకు నచ్చితేనే అమలు జరుగుతాయి. మంత్రులు రాజుచే నియమింపబడినా, వారు జాతీయ పంచాయతీసమితికే బాధ్యత కలిగి ఉండటం ఇందులో ఒకసుగుణం. 2/3 వంతుల మెజారిటీతో మంత్రులపై జాతీయపంచాయతీ సమితి అవిశ్వాసం ప్రకటించేందుకు రాజ్యాంగంలో అవకాశం ఉన్నది. అయితే పార్లమెంటరీ వ్యవస్థలో మంత్రివర్గం పడిపోగానే పార్లమెంటు కూడా రద్దుఅయినట్లు, ఈ జాతీయ సమితికూడా రద్దవుతుందో, లేక సమితి సభ్యులనుండి కొత్తవారిని రాజు మంత్రులుగా నియమి[illegible]

[illegible]

వియత్నాం దురాక్రమణ పూర్తిగా తొలగితేనే చైనాతో చర్చలు

62 సెప్టెంబర్ 8 ముందున్న పరిస్థితిని పునరుద్ధరించాలని శ్రీ నెహ్రూ ఉద్ఘాటన

ఉత్తర వియత్నాం అధ్యక్షునికి ప్రధాని సమాధానం

న్యూఢిల్లీ, డిసెంబర్ 17:

చైనా బుద్ధిపూర్వకంగా దురాక్రమణ జరిపినప్పటికీ, చైనా తాజాగా జరిపిన దురాక్రమణకు పూర్తిగా స్వస్తిచెప్పి 1962 సెప్టెంబర్ 8 వ తేదీకి ముందుండినపరిస్థితులను పునరుద్ధరించినట్లయితేనే, చైనాతో చర్చల కుపక్రమించేందుకు భారత్ సిద్ధంగా వుంటుంది అని ప్రధాని నెహ్రూ నిన్న ఉత్తర వియత్నాం అధ్యక్షునికి పంపిన సమాధానంలో పునరుద్ఘాటించారు.

భారత-చైనా సరిహద్దు పరిస్థితిపై ప్రపంచదేశాలు పలువురికి సంపినట్లుగానే ఉత్తరవియత్నాం అధ్యక్షునికి కూడా ప్రధాని నెహ్రూ ఒకలేఖ పంపివుండినారు. అందుపై భారత-చైనా సరిహద్దుపరిస్థితి తీవ్రాకారంగా పరిణమించినకిదుకు తీవ్రఆందోళనను వెల్లడిస్తూ, ఉత్తరవియత్నాం అధ్యక్షుడు శ్రీ హోచిమిన్, నవంబర్ 25 వ ప్రధాని నెహ్రూకు ఒక లేఖ వ్రాశారు. ఈలేఖకు నిన్న పంపిన సమాధానంతోనే నెహ్రూ పై విధంగా పేర్కొన్నారు.

ఉత్తరవియత్నాం అధ్యక్షుడు తమ లేఖలో యిలా పేర్కొన్నారు: "భారతచైనా సరిహద్దున సర్వదిన క్షోభకరమైన పరిస్థితి వాతావరణంలో ఆందోళన కల్గిస్తుంది. కాని భారత, చైనా ప్రజలమధ్య సంప్రదాయ సిద్ధంగా ఉన్న స్నేహాయ, యిబ్బందులన్నిటినీ అధిగమిస్తుందని, పలువారులు సామ్రాజ్యవాదులు చేస్తున్న దుష్ప్రచారాలను అర్థాసియా రాజ్యాం ఐకమత్యాన్ని చెడగొట్టజాలవని నా దృఢవిశ్వాసము. భారత చైనాప్రభుత్వాలు తమ ఉభయ దేశాలుమధ్య సరిహద్దున ప్రశాంత పరిస్థితిని తిరిగి నెలకొల్పేందుకు కృషిచేస్తాయని వియత్నాం ప్రజలు ఆశిస్తున్నారు."

నెహ్రూ సమాధానం

ప్రధానినెహ్రూ, ఉత్తరవియత్నాం అధ్యక్షునికి క్రిందివిధంగా సమాధానం వ్రాశారు:

"మా సరిహద్దుల్లో ఏర్పడిన తీవ్రపరిణామంగూర్చి నవంబర్ 25 నాటి సందేశంలో మీరు తీవ్ర ఆందోళనకు వెలిబుచ్చినందుకు కృతజ్ఞుణ్ణి.

చైనా ఏకపక్షంగా ప్రకటించిన యుద్ధవిరమణ, సైన్యాల ఉపసంహరణలను మొదటనారు భారీ ఎత్తున మూకుమ్మడిగా జరిపిన దాడిని, తత్ఫలితంగా సంభవించిన ప్రాణనష్టము వగైరాలను మనసులో వుంచుకొని పరిశీలించాలి.

ఈ సంక్షుభ్రణవిషయంలో తిరిగి శాంతియుత పద్ధతులు నవలంబించేందుకు ఉన్నదొక్కటే మార్గము. అదే సూటియైన మార్గము. అదేమంటే చైనా మూకుమ్మడిదాడి ప్రారంభించడానికి కొంచెం ముందుగా ఉన్న సరిహద్దుపరిస్థితి (స్థితిని) పునరుద్ధరించడము.

భారత్‌పై చైనా జరిపిన దాడి ముందుగా అనుకొన్నప్రకారం జరిపినదేనని, బుద్ధిపూర్వకమైన దురాక్రమణచర్యేనని మీరెరిగినదే. చైనీయులు చెబుతున్నట్లు వారు ఆత్మరక్షణకు ఎలాంటిచర్య తీసుకోలేదు. అలా వారు ఆత్మరక్షణకు చర్యేనుక తీసుకొనివుంటే, భారత భూభాగంలోని సుదూరప్రాంతాలను వారుఆక్రమించుకొనగలిగేవారుకారు. తమ మూడుఅంశాల ప్రతిపాదనను భారత్ అంగీకరిస్తే, తామిప్పుడు ఆక్రమించుకొనివున్న సువిశాల భారతభూభాగాలనుండి ఏకపక్షంగా ఉపసంహరించుకుంటామని చైనా యిప్పుడు ప్రకటిస్తున్నది!

ఐనప్పటికీ, తాను ఏకపక్షంగా ప్రకటించిన యుద్ధవిరమణ, సైన్యాల ఉపసంహరణలను చైనా అమలుపరచడంతో మేము ఏవిధంగాను బోధ్యం కల్పించుకోవడంలేదు.

వేరేదేశం భూభాగం ఒక అంగుళంమాత్రమైనా భారత్ వాంచించడగలేదని మీకు హామీ యిస్తున్నాను. చైనా బుద్ధిపూర్వకంగానే దురాక్రమణ జరిపినప్పటికి, ఇటీవల చైనా జరిపిన దురాక్రమణ పూర్తిగా తొలగించబడి, 1962 సెప్టెంబర్ 8 వ తేదీకి ముందున్న పరిస్థితి పునరుద్ధరించబడితే చైనాతో సంప్రతింపులు ప్రారంభించేందుకు మేము యిప్పుటికీ సిద్ధంగానే వున్నామని పునరుద్ఘాటించదలచాను."

భారత్‌పై నిష్కారణంగా చైనా దురాక్రమణ జరపడం నాకు విచారాన్ని కల్గించినా, యీ దురాక్రమణ దేశంలో జాతీయసమైక్యతను ఏర్పడ జేసినందుకు నాకు సంతోషంగా వుంది. అని ప్రధాని నెహ్రూ నిన్న యిక్కడ అధికార్లు, జవాన్లనుద్దేశించి మాట్లాడుతూ అన్నారు.

మరే సంఘటన యిలాగా జాతీయ సమైక్యతను ఏర్పడజేయలేదని, దురాక్రమణ నెదుర్కొనేందుకు ప్రజలు సంకుచితమైన కుల మత భాషా రాష్ట్ర దురభిమానాలు విడనాడి, తామంతా ఒకటే నన్న భావాన్ని ప్రదర్శించారని ప్రధాని నెహ్రూ అన్నారు. అత్యంత కష్ట[illegible]

బంగారం ధర పెరుగుదల

బొంబాయి కలకత్తాలలో

సిల్కు, సూలు వాయిదా వ్యాపారంపై నిషేధం

బొంబాయి, డిసెంబర్ 18: బొంబాయిలోను, కలకత్తాలోను బంగారం ధర నిన్న హఠాత్తుగా పెరిగింది. బొంబాయిలో 10 గ్రాములు 116 రూపాయలు పలికింది. కలకత్తాలో తులం 1 కి రు. 136-50 లు పలుకుతోంది. అంటే బొంబాయి 10 గ్రాములకు 9 రూపాయలు, కలకత్తాలో తులానికి 38-50 లు పెరిగింది.

బంగారపుబాండ్ల పథకాన్ని అమలుపరచడం వాయిదా వ్యాపారాన్ని నిషేధించడం ఆర్థిక మంత్రి ప్రకటన మొదలైన వాటివల్ల బంగారంధర తగ్గుతూ వచ్చింది.

ఇప్పుడు ఈ రెండు మార్కెట్టులోను ఈ పెరుగుదలకు ఇది పెద్దిళ్ళకాలం కావడం. అందువల్ల బంగారానికి గిరాకి పెచ్చరడం కారణంగా పేర్కొనబడుతున్నది.

సిల్కు స్టేపుల్ సూలుల వాయిదావ్యాపారం నిషేధం

సిల్కు, స్టేపుల్‌సూలులలో వాయిదా వ్యాపారాన్ని నిషేధిస్తూ కేంద్రప్రభుత్వం ఒకఉత్తర్వు జారీచేసింది. ఈ నిషేధోత్తర్వు దేశంలంతటా అమలుపరిస్తుంది.

ఇందులో ఇంతవరకు జరిగివున్న వ్యాపారాన్ని ఈరోజు రేట్లప్రకారం ముగించవలసిందిగాకూడా ప్రభుత్వం ఈతన ఉత్తర్వులో చేసింది.

లోహిత్ సియాంగ్‌లలో భారత స్కాట్లు

లడక్‌లో మామూలుస్థితి

న్యూఢిల్లీ, డిశం 17: నీఫాలోని లోహిత్, సియాంగ్ డివిజన్‌లలో భారత సైన్యం తాలూకు స్కాట్లు సంచారం చేస్తున్నారు.

కెమూంగ్ డివిజన్‌లో బొండిలాకు మన పరిపాలకులు చేరుకున్నారుగాని, అక్కడ చైనావారు ఆక్రమించడాన్ని ఏమీచేయలేదు. ఇంకా ఎల్లలు రాలేదు.

లడక్‌లో పరిస్థితి మామూలుగా వుంది.

మైనయీ పర్వత ప్రాంతాలలో శత్రువు నెదుర్కొంటున్న సైనికులకు ఆండగా అవసరమైన వస్తువుల ఉత్పత్తిని పెంచేందుకు దేశంలోని ఫ్యాక్టరీలు యితోధికంగా పనిచేస్తున్నవనికూడా జయన చెప్పారు, ప్రస్తుతం పరిపాలన యుద్ధ కార్యకలాపాలతో వైమానికదళం నిర్వహిస్తున్న పాత్రను ప్రధాని నెహ్రూ ప్రశంసించారు. విమాన దళాన్ని పటిష్టం చేసేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉన్నదన్నారు.

"పెకింగ్ రేడియో తీయని మాటలలో సత్యదూరమైన ప్రచారం సాగిస్తున్నది. చైనా నిజాన్ని ఎప్పుడూ చెప్పలేదు నిజంగా ఏమి జరిగిందంటే, చైనీయులు భారత భూభాగంలో ప్రవేశించి, ఆ ప్రాంతం మాది అంటున్నారు. మనము, అనగా భారత్ చైనా భూభాగాన్ని ఉల్లంఘించిందని యిప్పుడు వాళ్ళు అంటున్నారు. మన భూభాగంపై జరుపుతున్న యిలాంటి దురాక్రమణను ఎదుర్కొనేందుకు పెద్దపోరాటానికి భారత ప్రజలు సిద్ధపడవలసి వుంటుంది" అని ప్రధాని అన్నారు.

'రే' నట్టబంలో జరిగిన బహిరంగ సభలో ఉపన్యసిస్తూ, రెండేండ్ల తరువాత తాను 'రేకు వచ్చానని, యీ రెండేండ్లలో జరిగిన అభివృద్ధిని చూడటం తమకు సంతోషంగా వుందని శ్రీ నెహ్రూ అన్నారు. సైన్యంలో లడఖ్ ప్రజలకు గొప్పఅవకాశాలున్నవంటూ, లడఖ్, సీఫాలపై దాడిజరగడం దేశమంతటిపై దాడిజరగడమేనని, ఆ దాడిని ప్రతిఘటించేందుకు భారత ప్రజలంతా కృతనిశ్చయులై వున్నారని శ్రీ నెహ్రూ చెప్పారు.

నిన్న శ్రీ నెహ్రూ యిక్కడకు రాగానే వారికి జమ్మూ-కాశ్మీర్ ప్రభుత్వంలో లడఖ్ వ్యవహారాలమంత్రి శ్రీ కుషక్ బకూలా, తదితర ఉన్నత సైనికాధికారులు, పౌరశాఖాధికారులు స్వాగతం చెప్పారు. ప్రధానితోబాటు రక్షణమంత్రి శ్రీ చవన్, రక్షణశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ శేరు, లెఫ్టినెంట్ జనరల్ దౌలత్‌సింగ్, వీర్‌చైఫ్-మార్షల్ సింటో వున్నారు.

తటస్థ ఆసియా రాజ్యాలకు చైనా బెడద

శ్రీ ప్రేమ్ భాటియ

భారతదేశంపై చైనా దురాక్రమణలో గుణపాఠం ఒకటి నేర్చుకోటం, నిలదొక్కుకోటం అంశాన్ని గ్రహించటం జరిగింది. తటస్థ దేశాల భావాలయెడల చైనా దృక్పథ మేమిటో దీంతో తేటతెల్లమైంది. చైనా వారి మాటలకు చేతలకు గల వ్యత్యాసం, మధ్యనున్న అంతరం, భారతదేశంపై చైనా దండయాత్ర నిస్సందేహం చేసింది. శాంతి యుత సహజీవన ముండాలనే గొప్పసూత్రాన్ని సంపూర్ణంగా నమ్మతించటమేగాక, ఆసియా దేశాలలో చైనాకు గౌరవప్రదమైన స్థానాన్ని సమకూర్చిన దేశంపై చైనాపైనిక దండయాత్రను జరపటంలో ఆ సూత్రం పార్శ్వమే పోయింది.

చైనా తిరస్కార భావం

అయితే తటస్థ దేశాల భావాలట్లా చైనా దృక్పథ మేమిటి అర్థమై గ్రహించటానికి భారతదేశంపై అది జరిపిన సైనిక దండయాత్రనేగాక అంతకుమించి పరిశీలించవలసి వుంటుంది.

తటస్థ దేశాలంపై చైనాకుగల తిరస్కార భావాన్ని గ్రహించాలంటే, ఆ దేశం ఆసియా ఆఫ్రికా దేశాలను ఎప్పుడు, ఏ సమయంలో మంచిచేసుకోవాలని ప్రయత్నించింది అనడ యాన్ని గమనించడం అవసరమైవుంది. ఈ ప్రభుత్వాలకు శ్రీ చౌ ఎన్ లై పెద్ద పెద్ద ఉత్తరాలను వ్రాసి ఈ దేశాయెడల శత్రుచూపులున్నట్లు కనబడితే అవి ఉప్పొంగిపోయే వీలుంది. ఇండియాతో యేర్పడిన తగాదాలో తమ వార సీమిటో చైనా ప్రధాని తన ఉత్తరంలో వివరించారు. అంతేకాక ఈ ఈ వివాదం సంప్రదింపులద్వారా పరిష్కరించబడనట్లు చూడవలసిందనిగూడా ఆసియ ఆసియా, ఆఫ్రికా రాజ్యాలను కోరారు.

శ్రీ చౌ ఎన్ లై సంప్రదింపులలో వున్న నమ్మకాన్ని, ఆఫ్రో ఆసియా రాజ్యాలు పలుకుబడికి ఆయన యిస్తున్న విలువను అది సూచిస్తుందని యితరులు భావించటానికి అవకాశముంది.

అయితే ఈ పొగడ్త, శ్రద్ధయొక్కఅసలు అర్థమేమిటో గ్రహించాలంటే, అంతకు ముందు జరిగిన సంఘటనలను పరిశీలించటం అవసరం. ఈ సంఘటన లేమంటే, భారత భూభాగంపై దాడి వివాదగ్రస్థ ప్రాంతాన్ని దాటి పైగావున్న భాగాలుగూడాక్రాన్నివున్నాయి. పెకింగ్ తన సైనిక ఆధిక్యతను విస్పష్టంగా ప్రదర్శించటం.

భారత దేశంపై చైనాదాడికి ముందే ఆఫ్రో ఆసియా రాజ్యాలు శ్రీ చౌ ఎన్ లై విజ్ఞప్తిపేరు పుట్టటంలేదు, పెకింగ్ సైనిక దండయాత్ర మరీ క్షమించ వీలుకాందిగా తయారయ్యేది.

అయితే దండయాత్ర, బలప్రదర్శనం జరిగింతర్వాతనే విజ్ఞప్తి సంపటం సంభవించింది. ఈ సంఘటనల క్రమానికి ప్రాముఖ్యముంది.

చైనా ఈ నైఖరికి అర్థమేమిటి? అన్న ప్రశ్న ఒకటుంది. టూకీగా చెప్పాలంటే దీని అర్థమిది: చైనా మంచి సైనికబలంగల దేశం. తన సైనిక అదర్శాలకు సాధనలో శాంతియుత సహజీవనమనే బాధకరమైన సూత్రాలు అడ్డుగా నిలబడటానికి అది సమ్మతించదు. శాంతి, సంప్రదింపులో తనకు నమ్మకముందని చెప్తూనూ, దాన్ని సైనిక శక్తి, ప్రదర్శనతో బలపరుస్తూ, అవిధంగా ఆసియా, ఆఫ్రికాలోని తటస్థ రాజ్యాలను తాను ఒప్పించగలనని చైనా సమ్మతున్నదని గూడా యిది సూచిస్తుంది.

తాము అధికులమనే భావం, బలప్రదర్శనలో నమ్మక పుట్టుపడే యిట్టి దృక్పథం యేర్పడుతుంది. సంప్రదింపులద్వారా వివాద పరిష్కారానికి భారతదేశం సమ్మతించేట్లు తటస్థ రాజ్యాలు తమ పలుకుబడిని వినియోగించాలంటే, అదివైనా మంచి సైనికబలంగల దేశమని మొదట్లో రుజువుచేయటం ద్వారా మాత్రమే వీలౌతుందని ఆ దేశం నిర్ణయించుకుంది. పూర్వంలో సామ్రాజ్య కాంక్షగల రాజ్యాలు అనుసరించిన పంథాలను ఈ విశ్వాసం గుర్తుచేయకమానదు.

మోసం బయటపడింది

ఈ విధంగా పరిశీలించినట్లయితే శ్రీ చౌ ఎన్ లై తటస్థ రాజ్యం భావాలట్లా ప్రదర్శిస్తున్న శ్రద్ధ పూర్తిగా కొత్తవైఖరిలో కనిపించకమానదు. లోంగిపోయి సంప్రదింపులు ప్రారంభించటంతప్ప చైనా సైనిక అధిక్యతకు ప్రత్యుత్తరంలేదన్న గుణపాఠాన్ని బలహీనమైనదేశాలకు నేర్పటమే దీనిఅంతర్యం.

"మేము చెప్పిన నిబంధనం ప్రకారం మాతో సంప్రదింపులకు రండి లేదా బలవంతంగా మీరు సంప్రదింపులకు రావలసొస్తుంది. అది చైనా భారతదేశానికి తెలిపింది. ఆల్మ చైనా ప్రదర్శిస్తున్న సైనికబల ప్రదర్శనం ఒక్క తటస్థ రాజ్యాలకేకాక, దాని పొరుగు దేశం సోవియట్ యూనియన్‌కు గూడా గుణపాఠంగా వుంటానికి వుద్దేశించబడిందని చెప్పాలి.

కమ్యూనిస్టు సిద్ధాంతాల అమలు విషయంలో మాస్కో, పెకింగుల మధ్య కొన్ని విభేదాలు లేకపోలేదు. సామ్యతతో మెలగాలని మాస్కోచెప్పే ఉపన్యాసాలకు పెకింగ్ చాలా సార్లు కోపం తెచ్చుకుంది. కమ్యూనిస్టు సిద్ధాంతాలను సక్రమంగా వివరించగలిగింది తానేనని రుజువు చేయాలని చైనా తాపత్రయపడుతున్నట్లు నాకు తోస్తున్నది. తూర్పు గింది పరిశీలనటానికి చైనా అంత అలసిపోయిన దేశంకాదని రష్యాకు తెలియజేయాలనే అది ప్రయత్నించింది. అయితే మాస్కో ఎంతవరకు సంతృప్తి చెందింది తొలుతకోరల నిజ అవసరంలేదు. రష్యాను సంతుష్టపరచటానికి చైనా కృషిచేసిందని, అందులో మాస్కోను కలవరపరచటానికి వెనుదీయ లేదని మేము భావిస్తాము.

తైవాన్ పైనిజంగా లక్షణంగా వున్నదు, భారతదేశం చేయబోయే పనులు! అన్న ప్రశ్న దృష్టిగోచరమౌతుంది. చైనా పొరుగు దేశాలకు తొందరపాటుతనం సంబంధమైన పరిష్కార మార్గంగా తోచాలి. అందులో ఇది భారతదేశపు ఉద్దేశం కాదని స్పష్టంగా చెప్పవచ్చును.

భారతదేశంలో ఈ రోజున, స్వాతంత్ర్యాన్ని నిలుపుకోటమంటే ఈ 15 సంవత్సరాలలోనే కనీ వినీనంతగా, గొప్పగా వ్యత్యాసం వెల్లడి పైకొస్తుంది. ఈ విధంగా జరుగుతుందని చైనా ఊహించలేదు. భారతదేశ విషయంలో చైనా యింతకుముందుకూడా కొన్ని విషయాలలో తప్పటడుగులువేసిగూడాట నిజం. భారత దేశంలో ప్రజలు స్వేచ్ఛగా తమ భావాలను వెలిబుచ్చటాన్ని అంతోటలోలుగా అది వివరించింది. భయంతో కంపించి భారతదేశం కూలిపోతుందని చైనా భావించింది. అలా పడిపోటానికిబదులు భారతదేశం చైనా దౌర్జన్యానికి కోపంపొంది, ఆ కోపోద్రేకంతో చైనా దురాక్రమణను ప్రతిఘటించటానికి దేశమంతా ఏకత్రాటిపై సంపూర్ణ జ్యతతో నిలబడింది.

స్వదేశాభిమానంతో గూడిన విదేశ ద్వేషానికి, తెలికరపు జారీయాభిమానానికి ప్రపంచ చరిత్రలో వ్రస్తుతకాలంలో తావులేదు. భారతదేశంవంటి దేశం తన స్వాతంత్ర్యానికి అంతరాయం కలిగిందని భావించినప్పుడు ఆ దేశం స్వస్థంగావుండి, యితరులు కలవరిస్తుంటే చూస్తూ కూర్చోలేదు.

మనం అంతవరకువ, మిత్రస్నేహితులుగా భావిస్తున్న దేశం తప్పుగా ప్రవర్తించటంతో భారతదేశానికి తీవ్రమైన కోపం వచ్చింది.

కాబట్టి ఈక్రింది విషయాలను మరచిపోకుండా గుర్తుంచుకోటం అవసరం. భారత దేశం అనుసరిస్తున్నట్టి ప్రజాస్వామ్య పద్ధతి మందగమనయే అయివుంటుంది. అయితే దానిలో మార్పు సంభవిస్తే అది పెద్దది, దీర్ఘకాలమైందిగా వుంటుంది. దురదృష్టవశాత్తు భారతదేశానికి యెదురుకావచ్చు. అయితే చైనా పరిహద్దుదేశాలు దీనినుండి గ్రహించవలసిన గుణపాఠాలు వాటా వున్నాయి. నమ్మకస్థ పాతస్నేహితులు వెనక్కా కత్తిపోటు వేయగలదేశం ఎంతటిమోసాలిచ్చినా వెనుకాడదని గ్రహించాలి. కాబట్టి భారతదేశానికే యితరులుగూడా చైనా అలియన్స్ కిరణ లోకాలనర్పకవలికలున్నాయనిగుర్తుంచుకోవాలి.

— ఆకాశవాణి సౌజన్యంతో

లేఖలు

బి.టి.యస్.యల్.సి. రద్దుకాలు

అర్యా,

కృష్ణాజిల్లా వందిగాను గవర్నమెంటు బేసిక్ ట్రయినింగు స్కూలులో సీనియరు బేసిక్ ట్రయినింగు పరీక్షలు 1962 మార్చిలో జరిగినవి. జూన్ 18 వ తారీఖున పత్రికల ద్వారా పరీక్షా ఫలితములు ప్రకటించబడినవి. సుమారు 76 మంది ఉత్తీర్ణులైరి. ఉత్తీర్ణులైనవారి కింతవరకు సర్టిఫికేట్లు రాలేదు. ఉద్యోగాన్వేషణ క్రమము ప్రయత్నించువారి కిది చాలా అవసరము. జీవనోపాధికి ఈ విలంబన అత్యంత కష్టదాయకముగ యున్నది. మాలో అనేకమంది ప్రధానోపాధ్యాయులవారికి దరఖాస్తుద్వారా సర్టిఫికేట్లను కోరగా "సబ్‌ఎడిరీ క్రాక్డ్" విషయం కరెస్పాండెన్సులో యున్నదనిరి. ఆవిషయం తేలగానే మీని మీకు పంపుతామనిరి. మాలో అనేకమంది అనేక ఇంటర్వ్యూలకు వెళ్లి సర్టిఫికేటు లేనిదే ఉద్యోగములు పొందలేక పొద్దుచున్నారు. ఇట్లు జరుగుటవలన మాకు అర్థికముగా నష్టము కలుగుచున్నది. తలిదండ్రి ట్రయినింగు స్కూళ్లయందు వద్దనువారు మాకంటే వ ఉద్యోగము చేయుచున్నారు. ఇట్లు యూనివ జరిగినందువలన ఉద్యోగమే దేమో అని తోచుచున్నది. అనేక ప్రయాసం కోర్చి యీ బేసిక్ నింగు అయిన ఫలితము కనుపించుటలేదు. ఉద్యోగార్హత యున్నను సర్టిఫికేటు లేకపడుచున్న బాధలను పై అధికారులు మానుభూతితో గుర్తించి వ్యాసమునవారి నష్టాలను సవరించుటకు విద్యాశాఖ అధికారులను వినయపూర్వకముగా అర్థించుచున్నాను.

(కూచిపూడి) భాగవతుల గోపాలకృష్ణమూర్తి

* * *

ఇంటర్ పరీక్షలో తక్కువ మార్కులవారు

అర్యా,

ఆంధ్రా ఇంటర్మీడియట్ పరీక్షలో 25% మార్కులు వచ్చినవారిని 3 సం. బి. ఏ. లో మొదటి సం. కళాశాలలో చేర్చుకొనుమన్నారు. కాని ఇటు ఇంటరు పరీక్షలో 25% మార్కులు వచ్చి బిఎ లేక పోయినట్లు ప్యాసయినవారి [illegible] 3 సం. బి. ఏ. కు వెళ్ళవద్దని బిఎ పి. పి. పరీక్షకు వారిని కూర్చోనియుంచవలసి వచ్చు. ఇది పద్నాలుగు వాస్తు ఇటు పరీక్షలు ఉత్తీర్ణులయి ఆర్థికంగా ఆర్థికంగా 25% మార్కులు కలిగి పరీక్షలు వ్రాయలేక పోయినట్లు కనుపించుచున్నది. ఇట్లు ఇంటర్ పి. యు. సి. పరీక్షలు వ్రాయనందు మిక్కిలి నీరసము రాదు.

మరి 25% మార్కులు వచ్చిన కారణమే మిడియట్‌వారికి 3 సం. బి. ఏ. లో ప్రవేశించుగా వోళ్ళేయటు ఎలాగు కర్చుకొనుటకు వదిగా ఆంధ్రా యూనివర్శిటీవారి కోరుచున్నాను.

(నర్సారావుపేట) ఎం. ఆర్. కృష్ణమూర్తి

హెన్రీ ★ ★ కార్ల్ ఆండర్సన్



గాలులు జోరుగా విస్తాయట! అదేమిటో చూస్తాను.

అరే! గాలివటులలాగా ఎగురుతోందే!

ఓరేయ్! హెన్రీ! రక్షించరా! వాయువా! ఎగరకొడుతోంది గాలి.

ఛస్! చెవుల మడిగాలి! ఇంకా మన మెందుకు? గుండీలు పెట్టి కట్టేసా!—వాలు.

కర్నూలుజిల్లాలో బస్సులు జాతీయం వ్యతిరేకతకు ముఖ్యమంత్రి ఆగ్రహం

పేర్లు చెప్పకుండా కొందరిపై విమర్శలు

ఒత్తిడులకు లొంగరాదని శాసనసభ్యులకు హెచ్చరిక : ప్రభుత్వం వైఖరి మారదని వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, డిసెంబరు 17 :

వచ్చేఏడాది కర్నూలుజిల్లాలో బస్సులను జాతీయం చేయడాన్ని వాయిదా వేసేందుకు ప్రభుత్వంపై వత్తిడి తేబడుతున్నదని ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డి నేడు రాష్ట్ర శాసనసభలో చెప్పారు.

కర్నూలు జిల్లాలో బస్సుల జాతీయం విషయంపై రవాణాశాఖమంత్రి ప్రకటన చేసిన తరువాత ముఖ్యమంత్రి బోస్యం కల్పించుకొని యిలా అన్నారు.

"రవాణా జాతీయంపథకం కర్నూలు జిల్లాకు విస్తరించబడకుండా చూచేందుకు కొందరు ధనికులు, యితరులు ప్రభుత్వంపై చాలా ఎత్తిడి తెచ్చారు. ప్రైవేటు బస్సులయజమానులు తమపైన వచ్చిన చాలా రాయబారాలను సేన కలుసుకున్నాను. ఈ రాయబారాలు విఫలమయ్యేటప్పటికి, శాసనసభ్యులా ప్రభుత్వంపై వత్తిడి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రభుత్వంపై తేబడలిన యీగాంటి వత్తిడికి సుముఖతను చూపవద్దని శాసనసభ్యులను కోరుతున్నాను. ఇవి చిన్నవి సంబంధమైన విషయాలు. తీవ్రమైనవేవీ యిందులో లేదు.

ప్రజాసంబంధమైన విషయమై, ప్రజల ప్రయోజనార్థము చర్య తీసుకోవలసివుంటున్నప్పుడు, ప్రభుత్వం ఏలాంటి వత్తిడికి తలొగ్గదు."

అంతకుముందు శ్రీ టి. కె. ఆర్. శర్మ (నేడె) కర్నూలుజిల్లా బస్సులజాతీయం విషయాన్ని ప్రభుత్వ దృష్టికితెస్తూ, రవాణా శాఖమంత్రి శ్రీ బి. గురుమూర్తి ఒక ప్రకటన చేస్తూ యిలా చెప్పారు. "కర్నూలు జిల్లాలో రోడ్డు రవాణాను జాతీయంచేసే పథకాన్ని రోడ్డు రవాణాసంస్థ ఈ సరికే ప్రచురించింది. నిర్ణీత పద్ధతిన పరిశీలించవలసిన ప్రభుత్వం, ఈ సమస్యను చివరించి చెప్పడం సమంజసమంకాదు.

బస్సు సర్వీసులను జాతీయం చేయవలసిన జిల్లాల క్రమం నిష్కర్షయంలో, అనంతరామప్పన్ సంఘం సిఫార్సును అంగీకరించబడినప్పటికి, దానిని విరుద్ధంగా రవాణాసంస్థ [illegible] జిల్లాలో బస్సులను జాతీయం చేయడం ప్రభుత్వప్రమేయంలేకుండా సంస్థ ఏర్పడిన వివాదాన్ని పరిష్కార నిమిత్తం ప్రభుత్వ ప్రమేయం కలిగించవలసి వచ్చింది. ఇతరజిల్లాలకు తత్వంబంధ కలెక్టర్లకు ధరఖాస్తులు పంపుకోవాలి. 99 సంఘములపరకు పనిచేయుచున్నతాన్దార్లకు [illegible] పంపుకోవాలి. 200 సంఘములకన్నా సిమెంటుబాటాలు, ఆంధ్రప్రదేశ్ పనియోగాధికారి కంట్రోల్ వస్త్రుల డైరెక్టర్ హైదరాబాదుకు దరఖాస్తులు పంపుకోవాలి. దరఖాస్తులను వారు ఆసిల్దారులద్వారా పంపిన. అమోదించబడిన గృహనిర్మాణ పథకం, అంచనాలతోపాటు వారి దరఖాస్తులకు ఒకరూపాయి కోర్టుఫీజుస్టాంపులు కూడా జతపర్చాలి.

ఉస్మానియా విశ్వవిద్యాలయం

సెనెట్ స్థానాలకు ముగ్గురి పోటీ

హైదరాబాదు, డిశంబరు 15: ఉస్మానియా విశ్వవిద్యాలయం సెనెట్‌లోని రెండు స్థానాలకు జరుగుతున్న పోటీలు [illegible] 11-12-62 సాయంత్రం 5 [illegible] నిర్ణయించారు. ఆంధ్రప్రదేశ్ [illegible] ప్రభుత్వం ఈ పోటీలు నిలిపివేయాలని [illegible] లక్షలు [illegible] "జూనియర్ లెక్చరర్లు" అని చెప్పుతారని ప్రభుత్వం [illegible] (1) [illegible] (2) శ్రీ [illegible] (3) శ్రీ పి. వి. లక్ష్మణరావు.

హైదరాబాద్, డిశంబరు 17: కృష్ణా [illegible] 21, 22, [illegible] 1962 [illegible] ఆధ్యక్షత [illegible] శ్రీ [illegible] రెడ్డి [illegible] ఆధ్యక్షత వహిస్తారు.

సిమెంటు సరఫరాపై కంట్రోలు విధింపు

ఆంధ్రప్రదేశ్ ఉత్తర్వులు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, డిశం 16: స్టాటిస్టికల్ స్థాయిలో సిమెంటు పంపిణీపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పూర్తి కంట్రోలును విధించింది. గృహనిర్మాణపనులకు సిమెంటును తెచ్చుకోవటానికి తన అదేశాలను పాటించవలసిందిగా ప్రజలకు సూచించింది.

హైదరాబాదు, సికింద్రాబాదు కార్పొరేషన్ పురపాలక పరిధుల్లో చిన్న మరమ్మత్తులపనులు జరపటానికి, వసతి గృహాలు నిర్మించుకోవటానికి 200 సంచులకన్నా తక్కువ సిమెంటు కొనుక్కుదామన్న వినియోగదారుడు ఒక రూపాయి కోర్టుఫీజు స్టాంపుకు జతచేసి కంట్రోల్ వస్త్రుల డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ హైదరాబాదుకు దరఖాస్తు పంపుకోవాలి. 100 నుండి 199 సిమెంటుసంచులు కావలసియున్నవారు ఆంధ్రప్రదేశ్ ఇతరజిల్లాలకు తత్వంబంధ కలెక్టర్లకు దరఖాస్తులు పంపుకోవాలి. 99 సంచులపరకు వినియోగించుకున్నతాన్దార్లకు దరఖాస్తు పంపుకోవాలి. 200 సంచులకన్నా సిమెంటుబాటాలు, ఆంధ్రప్రదేశ్ వినియోగదారుడు కంట్రోల్ వస్త్రుల డైరెక్టర్ హైదరాబాదుకు దరఖాస్తులు పంపుకోవాలి.

ఉక్కు పరిశ్రమ

ఆర్థికమంత్రి దేశాయ్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, డిశంబరు 14: కరువు ఖర్చులు పెరుగుతున్నందువల్ల దేశంలో బాదుపు రెట్టింపుకావాలని ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ విజ్ఞప్తి చేశారు.

వైమానికుల దురాక్రమణ మూలంగా కల్గిన ఆర్థిక పరిణామాలను వివరిస్తూ శ్రీ మొరార్జీ ఇంకా ఇలా అన్నారు. "ఈవారు మనం అతిక్రూరము నిష్ఠురం అయిన దురాక్రమణను ఎదుర్కొంటున్నాం. దీనిని సంపూర్ణంగా తొలగించడానికి, ఉత్పత్తిని పెంచడానికి, ఇలాంటివి సంభవించకుండా చెయ్యడానికి మనం కొన్ని సంవత్సరాలపాటు కృషి చెయ్యవలసి ఉంటుందనటంలో సందేహంలేదు."

"కారణాలేవైనా ఇప్పుడు జాతీయాదాయంలో సుమారు 6% భారం భరించవలసివస్తున్నాం. దీనిని వీలైనంతవరకు ఇంకా తగ్గించవలసి ఉంటుంది. ప్రస్తుతమున్న తీరు పోయిన తరువాతకూడా 5 లేక 4 శాతం జాతీయాదాయం రక్షణకోసం ఖర్చు చేయవలసి వస్తుంది."

"మన జాతీయాదాయాన్ని 6% కంటే అభివృద్ధి పరచుకోవటానికి పిలుపునిస్తున్నాం. ఈ లక్ష్యసాధనకు మీదట 12లేక 18సంవత్సరాలలో భారతదేశంస్వావలంబన సాధించగలదని ఆశించాం. ఇప్పుడు మనం జాతీయ ఆదాయంలో 8 లేక 9 శాతం పొదుపు చేస్తున్నాము. దీనిని మూడవ ప్రణాళికా కాలంలో 12 శాతానికి, తరువాతగల ప్రణాళికలలో 15 శాతానికి పెంచుతూవలసి ఉంటుంది."

చైనీయుల దురాక్రమణ ఫలితంగా తలెత్తిన ప్రణాళికా కాలంలో చేయవలసిన పొదుపు ఇప్పుడే చేసి, ప్రయోజకత్వమైన విధంగా వినియోగించుకోవలసిన అవసరం ఏర్పడింది. ఇది బరువుగా కనిపించవచ్చునేగాని, కష్టమేమీ కాదు."

"మనం పొదుపును శాటింపు చేసుకోవాలి. పెట్టుబడి అధికంగా పెట్టాలి. [illegible]

వీర జాతీయవాదం: వీర కమ్యూనిజం

వీటి సంయోగమే చైనా దురాక్రమణ అని కృపలానీ

న్యూఢిల్లీ, డిసెంబర్ 16 : దురహంకార పూరితమైన చైనా లేఖలపై వివరణలు కోరటం భారతదేశానికి పరువు నష్టమని ఆచార్య కృపలానీ చెప్పారు.

"మా భూభాగంమీద నీవు స్వతంత్రించి యుద్ధ విరమణ ప్రకటించావు. నీ ప్రమేయం లేకుండా మా యిష్టంపంచిన వని మేము చేసుకుంటాము." మేము ఏమి చేసేది, ఎప్పుడుచేసేది మా చర్యలనుబట్టి ముందుముందు నీకే తెలుస్తుంది." అని చైనా దురుద్ధ విరమణ ప్రకటనలకు మనము ఘీమాగా సమాధానం చెప్పి వుండవలసింది" అన్నారు.

ఏమి చేయటానికి నిర్ణయించుకు నేముందు ప్రధానమంత్రి, దురాక్రమణదారుల నుంచి వివరణ కోరరాదని 'హిమాలయాల సమున్నతి' మహాసభకు అధ్యక్షత వహిస్తూ ఆచార్య కృపలానీ సూచించారు.

దురహంకార పూరితమైన చైనా విస్తరణవాదానికి కమ్యూనిజానికి మధ్య గల వ్యత్యాసాన్ని నిరూపించటం ప్రమాదకరమనీ, వీరజాతీయవాదము, వీర కమ్యూనిజాల సంయోగమే చైనా దురాక్రమణ అనీ జయన అన్నారు.

1950 నుంచి చైనా ప్రమాదాన్ని ప్రభుత్వం గుర్తించినప్పటికీ రక్షణ బలాలను పటిష్టం చేయకపోవటంవల్ల మన బలాలు అవమానంగాను, పరిణయిన సాధ్యసాధ్యాలు అమర్చుకోకుండాను తయారైనాయన్నారు.

పాశ్చాత్యదేశాలమాదిరి సహాయం చేస్తూనైనాకు సహాయం చేయటం నిలిపివేస్తే అప్పుడు భారతదేశానికి పాశ్చాత్యులు చేస్తున్న సహాయాన్ని ఖండించటానికి రష్యాకు హక్కు లేదన్నారు.

మూఢవీరతనుబట్టి మాత్రమే కాకుండా, మనదేశం యొక్క క్షేమానికి ఛిద్రతలకుగూడా టిబెట్ స్వాతంత్ర్య కృషిని భారతదేశం బలపరచాలని ఆచార్య కృపలానీ స్పష్టం చేశారు.

అఖిలభారత హిందూమహాసభ అధ్యక్షుడుగూడా ఎన్నిక అయిన శ్రీ వి. జి. దేశపాండే గూడా ఈ సమావేశంలో సంగంగంభాషు.

దేశరక్షణ కృషిలో గాంధీ వాదుల బాధ్యత

ప్రభాకర్‌జీ ఉద్బోధ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిశంబర్ 17 : నిర్మాణాత్మకమైన కృషిని జరిపే కార్యకర్తలు ప్రస్తుత జాతీయ అత్యవసరపరిస్థితిలో రక్షణ కార్యకలాపాలయందు శ్రద్ధవహించాలని ప్రజల నైతికబలాన్ని సమున్నతంగా నిలబెట్టటానికి కృషిచేయాలని శనివారంనాడు గాంధీభవనంలో గాంధీ సిద్ధాంత, సర్వోదయ కార్యకలాపాలు సాగిస్తున్న సంస్థల సంచాలకులు, ప్రతినిధుల సమావేశంలో అధ్యక్షోపన్యాసమిస్తూ శ్రీ ప్రభాకర్‌జీ ఉద్బోధించారు.

కార్యకర్తలు ప్రజలకు నైతస్థైర్యం కల్గించాలని ధైర్యం కల్గించాలని శాంతిసేవకురాలు శ్రీమతి రామేశ్వరి నెహ్రూ కోరారు.

కార్యకర్తల కృషిని తీవ్రతరం చేయటానికి ఒక కార్యక్రమ సంఘం ఏర్పాటు చేయబడింది.

మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్‌ను ఆహ్వానించి తీసుకుని ఆంధ్రప్రదేశ్ ఇతర రాష్ట్రప్రభుత్వాలు మద్యనిషేధాన్ని విజయవంతం చేయాలని కోరుతూ సమావేశం ఒక తీర్మానం చేసింది.

అదనపు భూవిశిష్ట సవరణ బిల్లు

ఆమోదం పట్ల రంగా సంతాపం

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 15: రైతులకు శిస్తుభారాన్ని మరి కొంతపెంచే అదనపు భూమిశిస్తు సవరణ బిల్లును ఆంధ్రప్రభుత్వం శాసనసభలోచే ఆమోదింప చేసిన సంగతిని వినితాము చాలా చింతిస్తున్నామని అఖిలభారత స్వతంత్ర పక్షం అధ్యక్షుడు ప్రొ. ఎన్. జి. రంగా, ఎం. పి, రంగా భవనం, హిమాయత్ నగర్, హైదరాబాదులో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ వెల్లడి చేశారు.

ఆంధ్ర మంత్రిమండలి ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలను అనుసరించి ఈ క్లిష్ట సమయంలో పన్ను హెచ్చించటానికి నిర్ణయం తీసుకున్నదని వారన్నారు. ఆంధ్ర శ్రేష్ఠులు దీనిని ప్రతి ఘటించటం న్యాయమేనని వారు తమ పోరాటాన్ని శాంతియుతంగా కొనసాగించగలరని నమ్ముతున్నామని వారు తెల్పారు.

రాష్ట్ర రక్షణ సంఘంలో ఇతర పార్టీలకు స్థానమివ్వనందు పోవటాన్ని వారు విమర్శించారు. ఇంగ్లాండు శ్రీ విశ్వనాథం నిరసన తెల్పినందుకు సంతోషిస్తున్నామని త్వరలో రాష్ట్ర రక్షణ సంఘం ఈ నైఖరిని తొలగించుకోగలదని ఆశిస్తున్నామని వారు తెల్పారు.

పారిశ్రామిక వివాదాలు

హైదరాబాద్, డిసెంబరు 15 : సనత్‌నగర్‌లోని స్పీడ్‌వెల్ ఎలక్ట్రికల్ (ప్రైవేటు) లిమిటెడ్, యజమానులు, పనివారల మధ్య 1960—61 లో మూడు నెలల బోనసు విషయంలో ఏర్పడిన వివాదాన్ని పరిష్కార్థమై హైదరాబాదులోని పారిశ్రామిక ట్రిబ్యునల్‌కు నివేదించడం జరిగింది.

గుంటూరులోని కృష్ణా సిమెంటువర్క్స్ మేనేజిమెంటుకు, పనివారు శ్రీ పి. విల్సన్ డేవిడ్‌కుల మధ్య పనినుండి తొలగించివేసిన కారణంగా ఏర్పడిన వివాదాన్ని పరిష్కార్థమై గుంటూరులోని కార్మిక న్యాయస్థానానికి నివేదించడం జరిగింది. ఫిక్కర్, ఆర్. వి. శ్రీరాములు పనివారల సంఘం శ్రీ జి. రామస్వామి తరుపున ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

రాజధాని వార్తలు

బంగారం విరాళం

ప్రజలకు జగద్గురు శ్రీ శంకరాచార్యుల విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 16 : ప్రజలందరూ చీనాదురాక్రమణను ప్రతిఘటించాలని జగద్గురు శ్రీ కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ శంకరాచార్యస్వామి విజ్ఞప్తిచేశారు.

ఈనెల 11 వ తేదీన ఆకాశవాణి ద్వారా ప్రజలకు సందేశమిస్తూ శ్రీ శంకరాచార్య స్వామి ఇంకా ఇలా చెప్పారు : కామాక్షీదేవి సమక్షంలో విజయప్రతిజ్ఞను. కామాక్షీదేవి అప్రమత్తతో ప్రజలను కాపాడుతుంటుంది.

మాతృదేశాన్ని కాపాడుకునేందుకు మనము, మన విధిగా బంగారాన్ని సమర్పించవలసిన సమయమిది. ప్రతి గ్రామంలో ప్రతిఒక్కరు మాతృదేశ రక్షణకై బంగారం యిస్తే, చిన్న సమర్పణపుష్పాన్ని ఒక హిమపుష్పతి పాదాలముందుంచితే అచిరకాలంలోనే మన దేశాన్ని విజయలక్ష్మి వరిస్తుంది."

"భారతీయులందరి వ్యాపకంలో ఏకైక దృఢనిర్ణయం నుండాలి. మన వృద్ధులూ, స్త్రీలవద్ద ఉండాలి. మన యువకులు లందరి చేతుల్లోని ఆయుధాలు అజేయమైనవై ఉండాలి."

మోమిన్‌పేట బ్లాకులో రు 18 వేలు వసూలు

నల్గొండ, పంచాయతీరాజ్య శాఖలమంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి నవంబరు 28వ తేదీన హైదరాబాద్‌జిల్లా మోమిన్‌పేట బ్లాకును సందర్శించారు. అక్కడి సమితి సర్వసభ్య సమావేశంలో పాల్గొన్నారు. సమావేశ కార్యక్రమానంతరం సమితిసభ్యులు జాతీయ రక్షణనిధికి రు. 18163—16 న. పై., సమర్పించారు.

సమితి కార్యాలయం మేనేజరు శ్రీ రత్నం, జాతీయ రక్షణనిధికై సుంద్రాకి తన ఉంగరాన్ని విరాళంగాఇచ్చి ఇతరులకు మార్గదర్శకులయినారు. సమితి ఉపాధ్యక్షులుకూడా ఒక బంగారు ఉంగరాన్ని విరాళంగా ఇచ్చారు. విరాళాల సేకరణకై సమితి ఒకప్రసంఘాన్నిఏర్పాటు చేసింది. మోమిన్‌పేట జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులు, రు 111లకూ ఉపాధ్యాయులు రు. 39లనూ విరాళంగాఇచ్చారు.

ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ డైరెక్టరేటు అసోసియేషన్ రు. 150లు విరాళంగా ఇచ్చారు. బైంసా మునిసిపల్ చైర్మన్ ప్రజల నుండి విరాళంగా సేకరించవలసిన రు.2115ల మొత్తాన్ని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి పంపారు.

33 మునిసిపాలిటీల మునిసిపల్ పనివారు ఇంతవరకు రు. 13158—63 న. న.పై. (ఒకరోజు వేతనం) 5 తులాల బంగారం విరాళంగా ఇచ్చారు.

1962 నవంబరు 18వ తేదీన పశిఫు గోదావరిజిల్లా కలెక్టరు శ్రీ జి. ఆర్. నాయర్ దిగువ బంగారు ఆభరణాలను విరాళంగా స్వీకరించారు.

రక్షణనిధి కిచ్చిన విరాళాలపై స్టాంపు డ్యూటీ

జాతీయ రక్షణ నిధికి ఇచ్చిన విరాళాలకు స్టాంపు అంటించిన రసీదులు కావాలని దాతలు కోరుతున్నట్లు తెలిసింది. ఈ సందర్భంలో భారత స్టాంపు చట్టంలోని 53(బి) యొక్క మొదటి షెడ్యూలును దృష్టికి తేవడం జరుగుతున్నది. ఈ చట్టాన్ని అనుసరించి ప్రతిఫలం ఆశించని, మొత్తం చెల్లింపులకు జారీచేసే రసీదులను స్టాంపు డ్యూటీ నుండి మినహాయించడం జరిగింది. జాతీయ రక్షణ నిధికి ఇచ్చే విరాళాలు ప్రతిఫలాన్ని ఆశించేవి కావందున స్టాంపు అంటించిన రసీదులు జారీచేయాలనే ప్రశ్నతలెత్తదు.

మెదక్ జిల్లాలో రక్షణ నిధికై రూ. 78,942.31 లు, 57 గ్రాముల బంగారం వసూలయ్యాయి. మెదక్ జిల్లాలో 15 లక్షల రూపాయలను వసూలు చేయాలని లక్ష్యం పెట్టుకొని అందుకై జిల్లాలో అంతటా తీవ్రంగా కృషి చేస్తున్నారు. ఈ రక్షణ నిధికై కనీసం 50 వేల రూపాయలను సేకరించాలని మెదక్ సమితి తీర్మానించింది.

హైదరాబాదుకు చెందిన శ్రీమతి శ్రీమతి గున్న ఈనెల 11 వ తేదీన గవర్నరుకు 500 రూపాయిల విరాళాన్ని రక్షణనిధి కిచ్చారు.

రక్షణ నిధికోసం విద్యార్థుల నాటకం

గవర్నర్ దంపతుల సందర్శనం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిశంబర్ 16 : రక్షణనిధి సహాయార్థం ఉస్మానియా విశ్వవిద్యాలయ నాటకసంఘం "లైఫ్‌విత్‌పేషన్" అనే ఇంగ్లీషు నాటకాన్ని రవీంద్రభారతి థియేటర్‌లో ప్రదర్శించారు, గవర్నర్ దంపతులు ఈ నాటకాన్ని చూచారు. ఉస్మానియా, తిరువనంతపురం విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షులు డా. డి. ఎస్. రెడ్డి, డా. గోవిందరాజులు ఈ నాటకానికి హాజరైనారు.

అమెరికాకు చెందిన సచ్చి శక్తిగల తాత్కాలికంగా పనిచేస్తున్న ప్రొఫెసర్ డా. జేగురియన్ ఈ నాటకానికి సారథ్యం వహించారు.

నాటకంలో బక్షీరుద్దీన్, బాబూఖాన్, లక్ష్మీనరసయ్యచౌదరి, అశోక్ గురుస్వామి పేషాలు చేశారు.

సోషియాలజీశాఖలో పనిచేస్తున్న శ్రీమతి పి. ఎస్. కాంగా నాటకానికి సూత్రధారిణి. విశ్వవిద్యాలయ నాటకసంఘం అధ్యక్షుడు శ్రీ యెజ్ బోర్‌కావాస్కే కృషికూడా మెచ్చుకోతగిందిగా వుంది.

రక్షణనిధికి శాసన సభ్యురాలి విరాళం

హైదరాబాద్, డిశంబర్ 17 : శ్రీమతి ఎస్. యల్. దేవి యం. యల్. ఎ. (అందోల్) జాతీయ రక్షణనిధికిగాను ముఖ్యమంత్రికి 23 తులాల బంగారము సమర్పించారు. శాసన సభ్యురాలుగా తమకు వచ్చే జీతమునుకూడా రక్షణ నిధికి ఇవ్వాలని ఆమె నిశ్చయించుకున్నారు. తన నియోజకవర్గములో రక్షణనిధి వసూలుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

శాసన సభ్యురాలు శ్రీమతి రెడ్డి రత్నమ్మ తులము బంగారము విరాళము ఇచ్చారు.

జెడ్‌పి చరసమితి అధ్యక్షురాలుగా శ్రీ టి. లక్ష్మీరెడ్డి ఎన్నిక

హైదరాబాద్, డిశం 18: జెడ్‌పి చరసంపంచాయతీసమితి అధ్యక్షురాలుగా శ్రీ టి. లక్ష్మీరెడ్డి ఎన్నికైనట్లు ప్రకటించబడినది. టి. లక్ష్మీరెడ్డికి 27 ఓట్లు రాగా ఆయన ప్రత్యర్థి శ్రీ ఎ. వెంకట్రావుకు 10 ఓట్లు వచ్చాయి.

ముఖ్యమంత్రి కార్యక్రమం

హైదరాబాద్, డిసెంబర్ 17: ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి డిసెంబరు 24 న విజయవాడలో బయలుదేరి గుంగళగిరి వెడతారు. గుంటూరు, పత్తెపనల్లి, నరసారావుపేట, తెనాలి, పామూరు, చీరాల, చిలకలూరుపేట, ఒంగోలు చూచుకొని 27 తేదీకి నెల్లూరుజిల్లా పాదిరి చేరుతారు.

ఉపాధ్యాయసంఘం మేళా సికింద్రాబాదులో

హైదరాబాదు, డిశంబరు 16 : వల్లగుట్ట గరల్స్ హైస్కూలులో ఆర్మీ ఉపాధ్యాయ సంఘం, సికింద్రాబాదు విభాగం వారు రక్షణనిధి సహాయార్థం మేళా జరిపించారు. ఇది గతవారంలో జరిగింది. ఈ సందర్భంలో జరిగిన అమ్మకాలవల్ల వచ్చిన రు. 550 లు రక్షణనిధికి ఇచ్చారు.

ధరల అదుపుకు అష్ట సూత్ర కార్యక్రమం

శాసనసభలో వ్యవసాయమంత్రి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, డిసెంబర్ 17 :

వ్యవసాయమంత్రి శ్రీ ఎ. బలరామరెడ్డి నేడు శాసనసభలో అత్యవసర పరిస్థితిలో ధరలను అదుపులో వుంచడానికి అష్ట సూత్ర కార్యక్రమం ఒకదానిని ప్రకటించారు.

ధరలను గూర్చి ప్రభుత్వము దృష్టికి తీసుకొనివచ్చినప్పుడు ఒక ప్రకటన చేస్తూ వింతపండు, మిర్చి తప్ప తతిమా అత్యవసర ఆహార ధాన్యాలు, వస్తువుల బోకుధరలు తగ్గుముఖములో వున్నట్లు మంత్రి తెలియజేశారు.

బియ్యం, ధాన్యానికి ధరల నిర్ణయంగూర్చి భారతప్రభుత్వ ప్రతినిధులు, ఆంధ్రప్రదేశ్‌లో మిల్లర్లు, వర్తకుల ప్రతినిధులతోడిసెంబరు 19, 20 తేదీలలో న్యూఢిల్లీలో చర్చించనున్నట్లు శ్రీ బలరామరెడ్డి వెల్లడించారు.

'సరములో ప్రభుత్వము, జిల్లాలో కలెక్టర్లు జీవితావసర వస్తువుల ధరవరలను కనిపెట్టివున్నారు. ప్రస్తుతమునకు తమంతట తాము ధరలను ఎంతవరకు అదుపులో వుంచున్నదీ గమనించదలచాము. వర్తక సంఘాల పూనికపైన బహిర్గత ధరలు కంట్రోలు ఎల్లవుంటే ప్రభుత్వము జాగ్రత్తగా కనిపెట్టి వుంది. ఇక ముందు ప్రతి సోమవారము సచివాలయంలో కార్యదర్శులు సమావేశమై ఏర్పిస్థితిని సమీక్షిస్తూ వుంటారు' అని మంత్రి చెప్పారు.

భారతప్రభుత్వంవారి ధరల విధానం సమసరించి తీసుకున్నచర్యలు, తీసుకోవలసిన చర్యలు ఈ నిధిమూన వుండగలవని శ్రీ బలరామరెడ్డి చెప్పారు.

(1) బియ్యం, ధాన్యంసేకరణ, ఈ వారాంతములో భారతప్రభుత్వ ప్రతినిధులు, వర్తక ప్రతినిధులతో చర్చలు జరుగనున్నవి.

(2) గోధుమలు : పాకశాలల మధ్యాహ్నపు భోజనములో వాల్పవంతు గోధుమలలో సవ్వలు చేయరలచాం. జొన్నలతోపాటు గోధుమలనుకూడా తీసుకోవాలని హరిజన్ హాస్టళ్లను కోరుతారు.

(3) రాయితీ దుకాణాలు : భారత ప్రభుత్వమువారు సరఫరాచేసే బియ్యాన్ని బీదతరగతి జనానికి చౌకధర దుకాణాలద్వారా సరఫరాచేసే ఏర్పాటుంది. ఈ పథకమునకు మంజూరు డిసెంబరు 31 తో పూర్తికానున్నది ఈ పథకాన్ని కొనసాగించే విషయమై త్వరలోనే నిర్ణయం జరుగగలదు.

(4) రెగ్యులేటెడ్ మార్కెట్లు: ఆహార ధాన్యాలనుకూడా చట్టము క్రిందకుతెస్తూ రాష్ట్రమంతటా ప్రజలకు అమ్మబడ్డవన్న వాణిజ్యవస్తువుల విక్రయ చట్టమును సవరిస్తాము.

(5) వర్తక సంఘాలు విజ్ఞప్తి: లాభాలను సరసమైనవి స్వీయిక పరిమితము చేసుకోవాలని వర్తక సంఘాలకు విజ్ఞప్తి చేయబడింది.

(6) వినియోగదార్ల సంఘ సంఘాలు : ప్రభుత్వ ఉద్యోగుల నిమిత్తము వినియోగదార్ల సహకార సంఘాల ఏర్పాటును ప్రభుత్వము మంజూరు చేసివుంది' సామాన్యజనము కోసం 5, కార్మికులకోసము 3 కోఆపరేటివ్ స్టోర్సు ఏర్పాటు చేయాలని ప్రభుత్వము నిశ్చయించింది,

(7) కూరగాయలు, పళ్ళు: హైదరాబాదు సికింద్రాబాద్‌లలో కూరలు, పళ్లను తెలంగాణా ప్రాంత వ్యవసాయ మార్కెట్లచట్టముక్రింద వ్యవసాయోత్పత్తిగా ప్రకటించబడింది. ఈ చట్టముక్రింద ఆలస్యంకండి సబ్జీనుండి, హిప్సానీగంజిలను మార్కెటులు ఏర్పాటుచేసి వున్నారు.

కిరసనీ: తగినంత సరుకు నిల్వచేసి, సరసమైన ధరలకు అందుపాటు చేయవలసిందిగా కోరుతూ భారతప్రభుత్వము వారి సూచనలను జిల్లా ఉద్యోగులకు తెలియజేయబడినది.

రక్షణనిధికి విరాళాలు

హైదరాబాద్, డిసెంబరు 17: డిసెంబరు 7 వ తేదీతో అంతమైన వారంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్‌కు ఈ క్రింద బంగారపు విరాళాలు వచ్చాయి.

కుమారి కనకమర్గ, ఒక ఉంగరం, కుమారి కె. ఉమాదేవి, ఒక ఉంగరం, కుమారి ఎ. వి. శశికళ, ఒక ఉంగరం, శ్రీ ఎస్. ఎస్. రఘుమల్లు, హైదరాబాదు ఒక ఉంగరం, శ్రీ చెన్నారెడ్డి, శ్రీరంగపూర్, ఒక చిన్న బంగారపు ముక్క.

ఔరంగాబాద్ బ్లాకులో సమితి అధ్యక్షుడు శ్రీ విఠల్‌రెడ్డి అను ఒక నెల గౌరవ వేతనాన్ని రక్షణనిధి కిచ్చారు. సమితి ఉద్యోగులు రు. 157 లు ఇచ్చారు. దీనికి తోడు సమితి ఆధిపత్యం క్రింద ఉన్న ఉపాధ్యాయులు రు. 165.93 ల విరాళాన్నిచ్చారు.

కోదాడులోని పంచాయితీ సమితి పౌర రక్షణ సమితివారు ఇంతవరకు ధనరూపేణా రు. 7,850, పిపీ అర్డర్ల ద్వారా రు. 792 బంగారం, బంగారు నగల రూపంలో 72 గ్రాములు 407 గ్రాముల వెండినగలు విరాళాలుగా వసూలు చేశారు.

ఖమ్మంజిల్లా మధిర బ్లాకులోని 12 గ్రామాలు రక్షణ నిధికి 317.00 గ్రాముల బంగారానికి తోడుగా రు. 3,279—47 ల విరాళాన్ని ఇచ్చారు. గ్రామంవారిగా విరాళాలు—మధిర : రు. 1,001, పెద్దగోవరం—రు. 116, మహాదేవపురం—రు. 108, దేదుగుప్పాడు—రు. 100, ఇల్లూరు—రు. 82, లేదిడిచెర్ల—రు. 54, మీనవోలు—రు. 76—10, బనగండ్లపాడు—రు. 80, ఎర్రుపాలెం—రు. 60, మాదుల్లి—రు. 73, సిరుపురం—రు. 5.



కుటుంబం అంతటికీ ఉపకరించే సముచితమైన సబ్బు

మార్గో సబ్బు



అతి నాజూకుగా, రమ్యమైన వాసనలీనే ఈ సబ్బు స్త్రీలకు, పిల్లలకు అతి మృదువుగా వుండే చర్మాన్ని పరిపోషించడంలో సాటిలేనిది. తడిచేసిన వేసవినూనెలో తయారుచేసిన, మగంధ పరిమళాలతో మేళవించబడిన ఈ సబ్బు చర్మవ్యాధు లన్నింటినీ నివారించి, శరీరానికి వన్నెచారేవరంగో ప్రసిద్ధికెక్కినది.

ది కలకత్తా కెమికల్ కంపెనీ లిమిటెడ్, కలకత్తా-29

దక్షిణ ఇండియా ఆఫీసు : 5/149, బ్రాడ్వే, మద్రాసు-1.

దీపాలంకరణ నిన్న మరియు

ఇవాళ్ల

"లాల్టీకా" రాష్ట్రీయ గ్రామాలలోను, పట్టణాలలోనూ, ప్రతిరోజూ ఈ మాదిరిగా జరుగుతూ కనబడుతుంది. అయితే దీనిలో ఇలా లోపాలు వున్నాయి. గట్టిగా గాలివీస్తే దీపం ఆరిపోతుంది. దాని చిమ్నీ గాజు పగిలిపోవచ్చు. ఇన్ని లోపాలు వున్నా మన దేశములాంటి భారత దేశానికి ఇలా వందల్సంవత్సరాలు చేసుకుపోయింది.

ఈ నాడు, మారుమూల గ్రామాలలో, పనములు గ్రహాలలో మరొక రకపు దీపాలంకరణ కనబడుతుంది, పట్టణాలవరకే పరిమితమైనది, సురక్షితమైనది, ఎప్పుడూ దీపమిచ్చు ఆధార పరచబడ్డది...ఏ వేళనైనా కాంతినిస్తుంది. సర్వదా వెలుగునిస్తుంది...అర్పి వేయడానికి కాంతివంతమైన వెలుగు.

కాంతివంతమైన వెలుగునూ, హాయి కాంతి మన్నికనూ, మంచి వేడినూ, ఎప్పుడైనా "112" మరియు "113" స్పెసిఫికేట్ చేయండి.

మీ

తృతీయ పంచవర్ష ప్రణాళికలో ఆహారధాన్యాల ఉత్పత్తి

లక్ష్యాన్ని మించి కోటిటన్నులు : ఆహారశాఖ

కృషి : నీటిపన్నులకు ప్రాధాన్యం

న్యూఢిల్లీ, డిసెంబర్ 16 :

తృతీయప్రణాళికలో నిర్ణయించిన 10 కోట్లటన్నుల ఆహారధాన్యాల ఉత్పత్తిలక్ష్యాన్ని సాధించడమేగాక, సుమారు కోటి లేక కోటన్నరటన్నులు అదనంగా ఉత్పత్తిచేయవచ్చునని ఆహారశాఖ ఆశిస్తున్నది.

పొన్న, దినుసులు, ప్రత్తి, జూట్ విత్తులు, అధికోత్పత్తికి సంబంధించిన ఒక కార్యక్రమాన్ని ఆహార - వ్యవసాయశాఖ రూపొందించింది. చిన్న నీటిపన్నుల, భూసారరక్షణ పథకాల గురించి కొత్తగా చెబుతున్నారు. 1963-64 లో ఇందుకు రు. 8,85,00,000 కేటాయించారు.

పరిస్థితి మరింత మెరుగుగా జరగడానికి పరిపండే రాష్ట్రాలలోని 40 జిల్లాలలో గట్టి ఏర్పాట్లు జరిగాయి. పథకం బట్టి సాంకేతిక మార్పులతో సాంప్రదాయికం పేరే 16 జిల్లాలలో అమలుజరుగుతున్నది.

రాష్ట్రాలనుంచి వస్తున్న వార్తలనుబట్టి ఈ ఏడాది పంటలు లక్ష్యజనకంగానే వున్నాయి. పరిస్థితంతా ఈ ఏటి ప్రత్యేకం కూడా 11 లక్షల బస్తాలు అధికంగానే వున్నది. జనం పంట మామూలుగానే 75 లక్షల బస్తాలు వుండగలదు.

100 జిల్లాలలో దినుసులు, జొన్న, పంట అధికోత్పత్తి కృషి సాగుతుంది.

ఇప్పుడు ఆహారశాఖ ఎదుర్కొనే సమస్య వ్యవసాయ పంటల ధరలు తగ్గిపోవడం. ప్రభుత్వం ఉత్పత్తిదారులకు న్యాయమయిన ధర గిట్టేట్లు చూడాలని కోరుతున్నది. ఆ పథకం అనేక వ్యవసాయ పంటలకు వర్తించవచ్చు. అలాగే జొన్నకు, మణుగుకు రు 10 నిర్ణయించనున్నారు.

— ఉత్సాహాన్ని పొందండి

300, 600 లేక 1200మి॥, 50వ.పై. 1½ 2 రూ॥ చొప్పున ప్రతిరోజూ, రెండు పూటలలో తరిగి చెల్లించుచు వర్ధతిపై పొందండి. అక్షరాలతో ఉత్తరాలు వ్రాయండి.

SUJATA (Pri) LTD.,
(40), Qutab Road, Delhi.

లోకపు ముతక సిల్కు మరియు ఆర్గాన్‌జైన్ అమృతము

కైతలపల్లి సిల్క్ ఫిలేచర్, మైసూర్, కొత్త పేరు కనకపురవారి ముతక సిల్కు పోగు ఆర్గన్‌జైన్‌నకై ఆఫర్లు, డైరెక్టు టు ఫెరికల్చర్ ఇన్ మైసూరువారికి 2 డిశంబరు 28 మ॥ 2 గంటలకు ముందుగానే చేరేట్లు కోరబడుచున్నది. కొనదలచువారి సంస్థలు లేక ఇతరులైనవారు పూర్తి వివరాలకు, లేదు ఆఫర్లను చిరునామా కలవారికి పోస్టుద్వారాగాని లేక స్వయంగాగాని ఆఫీసు గంటలలో ఏ పనిదినములలోనైనను పొందవచ్చును.

(సం)

డైరెక్టర్ ఆఫ్ సెరికల్చర్ ఏషియాటిక్ బిల్డింగ్స్, కెంపగౌడ రోడ్, బెంగుళూరు-9.

హెడన్‌సా

మూలవ్యాధుల నుండి

త్వరితగతిని నిరపాయముగ నివారణ కలిగిస్తుంది

హెడన్‌సాలో సుదృఢానము పోగొట్టు మందులేవి లేవు—బిడ్డలకు హానికరము కాదు.

DZ-1285 TG

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radhakrishna at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor: S. Sambhu Prasad. Phone: Madras 22244 & 21747 Hyderabad: 5703.

రోడ్డు రవాణా కార్పొరేషన్ నిర్వహణ

పెట్టుబడి రు 4½ కోట్లు : రెవిన్యూమిగులు 2470లక్షలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 17 : కార్మిక రవాణాశాఖమంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి ఇవాళ శాసనసభలో ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా కార్పొరేషన్ తాలూకు 1958 జనవరి 11 నుండి మార్చి 31 వరకు, 1958—59, 1959-60, 1960-61 జరూ ఖర్చుల నివేదికను వుంచారు.

1959-60 లో కార్పొరేషన్ పశ్చిమగోదావరిజిల్లాలో రవాణా సర్వీసులు కొన్నింటిని స్వాధీనము చేసుకుంది. కార్యక్రమం ఆ సంవత్సరములో పూర్తి అయింది.

1961 మార్చి 31 నాటి పెట్టుబడి రు 4.50 కోట్లు వుంది. ఇందులో రు 3.60 కోట్లు రాష్ట్ర ప్రభుత్వము ఇచ్చింది రు 0.45 కోట్లు సెంట్రల్ రైల్వే, రు 0.45 కోట్లు దక్షిణరైల్వే ఇచ్చింది వుంది. నివేదికకాలములో కేంద్ర రైల్వే మరో రు 23.31 లక్షలు ఇచ్చారు. రెవిన్యూ మిగులు క్రింద రాష్ట్ర ప్రభుత్వానికి రు24,70360.45 లు చెల్లించారు.



మొన్న 13-న ఉస్మానియా విశ్వవిద్యాలయ స్నాతకోత్సవంలో ఉపన్యసించడానికి మైసూరు గవర్నర్ వేదికమీదికి వస్తున్నప్పటి చిత్రం ; ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఛాన్సలర్ హోదాలో వారిప్రక్కనేవున్నారు.

ప్రపంచంలోకెల్ల పెద్ద రోజా!

పాంబర్స్, డిశంబరు 17 :

1963 రోజ్ పాంబర్స్‌లో జరిగే అంతర్జాతీయ పుష్ప (గార్డెన్) ప్రదర్శనలో ఉంచేందుకు ఉత్తర జర్మనీకి చెందిన ఒక వృద్ధుడు ప్రపంచంలో యిదివరకెన్నడూ ఎవ్వరూ చూడ నంతటి పెద్ద రోజా పుష్పాన్ని పూయించాడు.

ఈ రోజా వ్యాసం 12 సెంటీమీటర్లు. ఆసగా దాదాపు 5 అంగుళాలు. ఈ పుష్పాన్ని పూయించినది ఒక జర్మన్ వృద్ధుడు. 130 రకాల రోజాలు పెంచారు.

వజ్రాలగనులు

కర్నూలు, అనంతపురం, కృష్ణాజిల్లాలో అన్వేషణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిశంబర్ 17: పరిశ్రమలమంత్రి డా॥ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య నేడు శాసనసభలో వర్తమానసంవత్సరము కర్నూలు, అనంతపురం, కృష్ణాజిల్లాలలో వజ్రాల కోసము అన్వేషణ జరుగుతుందని చెప్పారు.

శ్రీ స్వర్ణవేమయ్య ప్రశ్నకు సమాధానముగా కర్నూలుజిల్లా బనగానపల్లి, రామన్నపేట, అనంతపురంజిల్లా వజ్రకరూరు, కృష్ణాజిల్లా కోడూరులలో వజ్రాలగనులు వున్నట్లు భావించబడుతోందని మంత్రి తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ ఖనిజ పరిశోధన శాఖవారు ఈ పరిశోధన సాగిస్తారని చెప్పారు.

గుంటూరుజిల్లా, ఒంగోలు తాలూకా కొండేపు, ఒంగోలు, వర్షిమెట్ట, తమ్మారం, సింగరాయకొండ, వెంపెర్ల, మణికేశ్వరములలో నూగ్నుటైట్ వున్నట్లు సర్వేలో వెల్లడి అయినట్లు, సర్వే నివేదికను పరిశీలించుటకు ప్రత్యేకసంఘాన్ని నియమించినట్లు పరిశ్రమల మంత్రి శ్రీ జె. యల్. యన్. చౌదరికి తెలియజేశారు.

పరసారావుపేట తాలూకా బొగ్గులకొండ ప్రాంతములో గంధకములేదని అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లోని పరిశ్రమలకు నెలకు 2141 హామీలు వస్తున్నవనీ పరిశ్రమల మంత్రి శ్రీ జి. బాలనయ్యకు చెప్పారు. అయితే నెలకు 1781 లు మాత్రము సఫలం అవుతోందనీ, రాష్ట్ర ప్రభుత్వము గట్టిగా అభ్యర్థించినందున మామూలు కోటా సరఫరాచేయుటకు కేంద్రం అంగీకరించినట్లు తెలియజేశారు.

ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు శాసనసభలో రాష్ట్రములో సహకార పద్ధతిన పనిచేసే పాడికేంద్రాలు లేవనీ అయితే పాంపరపరా పంపులు వున్నాయనీ వాటికి ప్రభుత్వము అప్పు సబ్సిడీ మంజూరు చేస్తున్నారనీ, శ్రీ వేమయ్యకు చెప్పారు.

శ్రీ వెంకటేశ్వరరావు ప్రశ్నకు సమాధానముగా ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలలోని సబ్ రిజిస్ట్రారు సహకారసంస్థల సీనియర్ ఇన్‌స్పెక్టర్ల పుద్యోగాలను సమన్వయం చేసేవిషయం ప్రభుత్వ పరిశీలనలో వున్నట్లు మంత్రి తెలియజేశారు.

రాష్ట్రంలో వ్యవసాయ విశ్వవిద్యాలయం

బిల్లుపై శాసనసభలో చర్చ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 17 : ఆంధ్రప్రదేశ్ శాసనసభలో నేడు 'వ్యవసాయ విశ్వవిద్యాలయం బిల్లు' పై చర్చ ప్రారంభమైంది.

వ్యవసాయ ప్రధానమైన ఆంధ్రప్రదేశ్‌లో గ్రామీణ విశ్వవిద్యాలయం చాలా అవసరమని 'ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం బిల్లును ప్రతిపాదిస్తూ వ్యవసాయ మంత్రి శ్రీ ఎ. బంగారారెడ్డి చెప్పారు.

"ప్రస్తుతము వ్యవసాయ కళాశాలలు విశ్వవిద్యాలయం క్రింద విస్తరణ, పరిశోధనాకేంద్రాలు ప్రభుత్వము క్రింద ఉన్నాయి. వ్యవసాయ విద్యకు సంబంధించిన కార్యక్రమాలను సమన్వయించిన పరిశోధనా ఫలితాలను వ్యవసాయదార్లకు, ఉత్పత్తిదార్లకు అందింపజేయడానికి ఆంధ్రప్రదేశ్‌లో గ్రామీణ విశ్వవిద్యాలయం అత్యవసరం" అని వ్యవసాయమంత్రి చెప్పారు.

మంత్రి ఇంకా ఇలా అన్నారు : "1957 నేలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము భారత ప్రభుత్వమువారు పంపిన గ్రామీణ విశ్వవిద్యాలయాల పథకమును పరిశీలించి రాష్ట్రములో ఒక విశ్వవిద్యాలయం ఏర్పాటుకు సూచనలు చేసే నిమిత్తము ఒక సంఘమును ఏర్పాటు చేసింది. రాజేంద్రనగర్‌లో వ్యవసాయ సంఘం సిఫార్సు చేసింది. ఆ సిఫార్సును ఆమోదించి ప్రభుత్వము పూర్వశాసనసభలో ఒక బిల్లును ప్రతిపాదించింది. బిల్లు సెలెక్టు కమిటీకి నివేదించబడింది. సెలెక్టు కమిటీ ఆ శాసనసభకు నివేదికను కూడా సమర్పించారు. ఆ శాసనసభ రద్దు అయినందున బిల్లు కొనసాగలేదు. అందువలన ఇప్పుడు ఈ పనిని పూర్తిచేయాలని ప్రభుత్వము నిశ్చయించింది."

ఈ శాసనములోని ప్రధానాంశము లేమనగా:

(1) బిల్లులో సూత్రముగా నిర్వహించిన రీతిని విశ్వవిద్యాలయం స్థాయిలో వ్యవసాయ విద్యకు ఏర్పాట్లు.

(2) అకడమిక్ కవున్సిల్, అధ్యయన శాఖలు (ఫాకల్టీలు) వగైరా సర్వ హంగులతో విశ్వవిద్యాలయం నిర్వహణకు తూజ మాత్యమండలి ఏర్పాటు చేస్తున్నారు.

(3) ఛాన్సలర్, వైస్—ఛాన్సలర్ తదితర విశ్వవిద్యాలయం ఉద్యోగులు ఉంటారు.

(4) వ్యవసాయ పరిశోధనా కేంద్రాలు, పరిశోధన నిమిత్తము వ్యవసాయం, గృహనిర్వహణ శాస్త్రవిస్తరణ సేవం ఏర్పాటు.

(5) నిర్ణీత తేదీ నుండి వ్యవసాయం, పశువైద్య కళాశాలలు, గృహనిర్వహణశాస్త్ర కళాశాలం బదిలీ, నిర్ణీత తేదీ నుండి మూడు సంవత్సరాలలోగా విశ్వవిద్యాలయం క్రిందకు వ్యవసాయం, పశుగణాభివృద్ధి సంస్థలు బదిలీ.

(6) విశ్వవిద్యాలయం ఆర్థిక వ్యవహారాల నిర్వహణకు ఆర్థిక సంఘం ఏర్పాటు.

ఈ పై అధ్యాయాను అమలుజరుపుట ఈ బిల్లుయొక్క ఉద్దేశ్యమని మంత్రి చెప్పారు.

ఈ గ్రామీణ విశ్వవిద్యాలయం ప్రభుత్వ ప్రమేయంలేని సర్వ స్వతంత్ర సంస్థగా ఉండగలదని వ్యవసాయం, పశువైద్యకళాశాలలు, 46 పరిశోధనాకేంద్రాలు ఈ విశ్వవిద్యాలయం క్రిందకు మారుతాయన్నారు.

సవరించబడిన అంచనాల ప్రకారం విశ్వవిద్యాలయం ఏర్పాటుకు రు. 206.20 లక్షలు ఖర్చు అవుతుందనీ ఇందులో రు. 106.20 లక్షలు ఆవర్తక ఖర్చు, రు. 46 లక్షలు ఆవర్తక ఖర్చు అని మంత్రి తెలియజేశారు. వ్యవసాయ ప్రధానమైన ఆంధ్రప్రదేశ్‌లో రు. 50 లక్షలు ఖర్చు చేయులచిన్నట్లు, ఇందులో రు. 25 లక్షలు పరిపాలనాశాఖ ఖర్చులక్రింద ఇవ్వడానికి కేంద్రము అంగీకరించినట్లు చెప్పారు. కాన్పూర్ విశ్వవిద్యాలయం (అమెరికా) ఉచితముగా వున్నకాలు, పరికరాలు ఇవ్వడానికి అంగీకరించిందని అన్నారు.

మంత్రి ఉపన్యాసానంతరము బిల్లుపై చర్చ ప్రారంభమైంది.

తొలి ఆంధ్ర ప్రధానులు:

తిరువూరులో మోరార్జీపై: రాష్ట్రంలో తోళ్లపరిశోధనసంస్థ

హైదరాబాద్, డిసెంబరు 17 : కృష్ణాజిల్లా, తిరువూరు తాలూకాలో అరు రెజర్వు అటవీ వులలోని 1155 ఎకరాలలో అటవీశాఖవారు బీడీ, ఆకు ప్లిప్టస్‌చెట్లు నాటినట్లు నేడు శాసనసభలో ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి తెలియజేశారు. నాటినచెట్లలో 40% బ్రతుకాయనీ, ఎకరానికి 28 నుండి 130 వరకు ఖర్చు అయిందనీ తెలియజేశారు.

తోళ్ల పరిశోధనాసంస్థ ఏర్పాటు

పరిశ్రమలమంత్రి డాక్టర్ యం. యస్. లక్ష్మీనరసయ్య నేడు ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ రాష్ట్రంలో తోళ్లపరిశోధనాసంస్థను ఏర్పాటుచేసే ప్రతిపాదన ప్రభుత్వమువారి పరిశీలనలోవున్నట్లు తెలియజేశారు. ఈసంస్థను ఎక్కడ ఏర్పాటుచేసేది, ఇతర వివరాలు ఇంకా తేలవలసివుందని అన్నారు.

ధర్మాదాయాలకమిషన్ నివేదిక

డాక్టరు సి. సి. రామస్వామిఅయ్యర్ అధ్యక్షులుగావున్న ధర్మాదాయాల కమిషన్ నివేదిక ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి అందింది.

అయితే భారతప్రభుత్వము దానిమీద వుత్తర్వులు జారీచేయనందున ప్రస్తుతము సిఫార్సులను అమలు జరిపే విషయప్రసక్తిలేదని ధర్మాదాయాలమంత్రిణి శ్రీమతి సదాలక్ష్మి చెప్పారు.

ORIENTAL HOMOEOPATHIC COLLEGE. (APN)
P.O. Basti Sheikh (Jullundur)

14 వ వసంతాన వారం



విజయా రిలీజ్ -Vanaja

తలనొప్పి మిమ్మల్ని క్రుంగతీస్తూంటే...



సారిడన్ 'రోష్'

సారిడన్ నొప్పులనుండి త్వరితముగా, నిశ్చయముగా, నిరపాయముగా స్వస్థత కలిగించును. తలనొప్పి, ఒంటినొప్పి, పంటినొప్పి, జ్వర చిహ్నములు, మామూలు అస్వస్థతలకు సారిడన్ వేసుకోండి.

పెద్దవారికి : 1 బిళ్ళ. పిల్లలకు : ½ నుండి ¼ బిళ్ళ వరకు.

ఒకే ఒక బిళ్ళ చాలును
ఒక బిళ్ళ ఖరీదు 13 నయా పైసలు

త్వరితముగా, నిరపాయముగా, నిశ్చయముగా
నొప్పిని పోగొట్టును, నేదదేర్చును, నవోత్సాహము కలిగించును 'రోష్' తయారు ఏకైక డిస్ట్రిబ్యూటర్లు : వాల్టాస్ లిమిటెడ్

JWT-LYT 3526

GOODYEAR

గుడ్‌ఇయర్‌వారి నాలుగు ప్రఖ్యాత టైర్లు

మూడింతలు దృఢమైన 3-T★ త్రి-టి ప్రోసెస్‌తో తయారైనవి



నిస్సందేహముగా గుడ్‌ఇయర్ 3-T ప్రోసెస్‌లోగల యీ మూడు సాటిలేని లక్షణాలు నిరూపించబడినవి:

1. ఈ హైరు హైబ్రిడ్ యిరర టైర్ల కంటె చాలా గట్టిది. రోడ్డుమీద పోతున్నప్పుడు తొందరగా వేడెక్కదు.
2. ఈమాత్రం, ఆమాత్రం దెబ్బలకు చెక్కుచెదరదు.
3. చాలాసార్లు రీట్రెడింగు చేయవచ్చును. కాబట్టి మైలుకయ్యే ఖర్చు చాలా తక్కువ.

గుడ్‌ఇయర్ 3-T ట్రక్కు టైర్లు యితర టైర్లకంటె దృఢంగా నక్కులా వుంటాయి. వాటి కయ్యే ఖర్చు చాలా తక్కువ.



దీనివల్ల పరుకులను దూర ప్రదేశాలకు పంపుట కయ్యే ఖర్చు సగానికి సగం తగ్గుతుంది.

తిన్నగా నిరాటంకంగా బయలుదేరు లాగి అదనపు మైలేజిని యిచ్చును.

ట్రెడ్ 50 శాతం హెచ్చుదళసరిగా వున్నందున మంచి రోడ్లు, చెడ్డ రోడ్లమీద కూడా చెల్లినా చాలా కాలం పనిచేయును.

పరిగ్గాలేని రోడ్లమీద ఎక్కువ బరువులు లాగుటకు శ్రేష్ఠమైనది.

★ఒక ప్రత్యేకతగల గుడ్‌ఇయర్ ప్రోసెస్

GOODYEAR

ప్రపంచంలోకెల్లా పెద్ద టైరు కంపెనీ

JWTG 6192